19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Wednesday | 20-03-2024 | Vol: 19 | Issue: 298 | Pages :1 | Rs 6.00




# No necessary of Sympathy Politics




- Kavita will comes out like purified pearl
- BRS doesn't require vain display
- KCR remain in the hearts of Telangana people
- Allegations are no knew for him
- We always resist them. Such determination only brought Telangana
- Sharpness is the characteristic nature of BRS
- Telangana people definitely give votes in favour of KCR


Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


Hyderabad, Netidhathri :

At present situation KCR doesn't need sympathy politics. He is like Mountain Meru and Mount Everest. It will be great loss to any leader to play politics against him by joining the enemy camps. Selfish leaders will always remain as historically veil persons. The allegations that there was no response from BRS party leaders during the arrest of Kavita are baseless. Those who are making such allegations have not keeping in their mind that KCR is always being a leader of the cause and never want to use sympathy for this political mileage. If anybody thinks in this way that will shows their ignorance. Any father, who raises his children with brevity, never taught them cowardliness. Behind the firmness exhibited by Kavita after arrest only shows the nature of her father how he brought up his children during their childhood. Now Congress wants play its hermaphrodite politics. Allegations are not new for KCR family. Now BJP wants to crush it. But BRS is the party of people. BRS is filled with self existence of Telangana. KCR is the leader of Telangana. He fought relentlessly for separate state and finally achieved his goal. He faced number of up and downs during his Telangana movement. He also faced number of constraints during Telagana agitation. Kavita also faced number of oppressions during the agitation for separate state. So now she won't care the repression acts of BJP. At any time KCR only the leader who shows direction to Telangana. Now BJP want's to left KCR in self protection. But his heart not such weak as BJP think. He fought rigorously for Telangana during the period of agitation. The main reason for KCR silence is his confidence on Kavita that she never indulged in fraudulent acts. Now the Telangana society is fell in deep sorrow for losing the leadership of such strong leader. Now the people realised that they unnecessarily lost the rule of 'Ramarajya'. This realisation among people definitely brings back KCR into power. So BRS will gain majority seats in coming Parliament elections.

Till yesterday every leader wanted small place in 'car party'. They look forward for the grace of KCR. Then KCR opened the gates of his party and succeeded in making empty BJP and Congress parties. KCR knows very well that during adverse time, BRS also face same fate like Congress and BJP. This is the reason for KCR not bothering about such evacuations of leaders from the party. During Separate State movement also leaders of other parties always tried to weaken the movement. For this purpose they want to split the party into pieces and put their efforts in this way and succeeded in some extent in pulling the leaders towards their parties.

19th ANNIVERSARY YEAR
www.netidhatri.com
నేటిధాత్రి
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం | 20-03-2024 | సంపుటి : 19 | సంచిక : 298 | పేజీలు : 2 | రూ॥ 6.00

## హైదరాబాద్‌లో ఇల్లు కొంటున్నారా

ఎపిసోడ్ - 3




# బంజారా హిల్స్ రోడ్ నెం.14?

# ఏం జరిగింది!?




## బుల్డోజర్లు వస్తున్నాయి చూడు?

## భాగ్యనగర్ స్టూడియో స్థలంలో బాగోతం.

## రాఘవేంద్ర కన్స్ట్రక్షన్ కబ్జా కహానీ!



- బిల్డర్లతో అధికారుల మిలాఖత్.
- నాయకులతో సంచుల దండలు.
- నాయకులకు, అధికారులకు లక్షలకు లక్షలు, కొంతమందికి కోట్లు?
- నిబంధనలకు తూట్లు...వెలసిన అపార్ట్మెంట్లు!
- 20 ఫీట్ల నాలా 4 ఫీట్లకు కుదింపు?
- స్టూడియో వెనకాల వున్న ప్రభుత్వ భూమి స్వాహా?
- అధికారులను ప్రశ్నిస్తే అప్పుడు మేం లేమంటున్నారు?
- ప్రభుత్వం ఆదేశిస్తే కూల్చేస్తామంటున్నారు?
- నాయకులు మాకేం సంబంధం అంటున్నారు?
- కూల్చడమే మేలని జనమంటున్నారు?
- అక్రమార్కుల భరతం పట్టమంటున్నారు?

5 లో




నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

## ఆర్టీసీ ఉద్యోగుల హెచ్ఆర్ఏను సవరించిన యాజమాన్యం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఉద్యోగుల ఇంటి అద్దె భత్యం (%ఎ=ూ%)ను ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. జీవో నంబర్ 53 ప్రకారం హెచ్ఆర్ఏ సవరణ చేయాలని 2020లో ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించింది. అప్పుడు ఆర్టీసీ ఉద్యోగుల పే రివిజన్ చేయకపోవడంతో హెచ్ఆర్ఏ సవరణను ఆర్టీసీ తాత్కాలికంగా నిలుపుదల చేసింది. తాజాగా 2017 పే స్కేల్‌ని రివిజన్ చేసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జీవో నంబర్ 53 ప్రకారం.. ఉద్యోగుల హెచ్ఆర్ఏను యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. హెచ్ఆర్ఏ సవరణపై జరుగుతున్న అసత్య ప్రచారం నేపథ్యంలో టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం వివరణ ఇచ్చింది.

బుధవారం | 20-03-2024 | సంపుటి : 19 | సంచిక : 298 | పేజీలు : 3 | రూ॥ 6.00

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: హరీశ్ రావు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం

4 లో

## దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి

### వినోద్‌కుమార్



**కరీంనగర్ , నేటిధాత్రి:**
ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీంచారు. ముస్తాబాద్, పోతుగల్, సేవాలాల్‌తండా, గన్నెవాని పల్లెలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. రైతులు కష్టపడి పండించిన పంటలు 15 రోజుల్లో కోతలకు వచ్చే సమయంలో మొన్నటి వరకు సాగునీరు లేక, కరెంటు రాక అల్లాడారని గుర్తుచేశారు. కొందరు కడుపు మండి పశువులను మేపారని, మరికొందరు పంటలకు అగ్గి పెట్టుకుని అన్నమో రామచంద్రా అంటున్న సమయంలోనే ప్రకృతి కన్నెర్రచేసి వడగండ్ల వానతో పూర్తిగా నష్టపరిచి వారిని మరింత కుంగ దీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి మరింత దిగజారకముందే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.




## ప్రభుత్వ భూమిపై కన్నేస్తే "పొలం" వశం కావల్సిందే..?

- ప్రభుత్వం మారగానే "కండువా మార్చాడు".... "కబ్జాలు" మొదలుపెట్టాడు..?
- తన అక్రమాలను "వివేకం"గా కప్పేశాడు?
- స్థానిక ఎమ్మెల్యే వివేక్ కి కూడా సమాచారం అందించాం.."స్థానిక కౌన్సిలర్"
- ఎంక్వయిరీ చేసి తక్షణమే చర్యలు తీసుకుంటాం.."తాసిల్దార్"
- విలువైన ప్రభుత్వ స్థలంపై కన్నేసి పార్టీ మారిన నాయకుడు

**రామకృష్ణాపూర్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జా కావాల్సిందేనా ?..... ఆ భూమి కాస్త "పొలం"వశం కావాల్సిందే నా? అని క్యాతనపల్లి పుర

2 లో

### ప్రభుత్వ భూమి అయితే కాపాడుతాం : మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్



రామకృష్ణాపూర్ పట్టణంలోని 21 వ వార్డు భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా లోని సులబ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయంపై మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్ ను నేటిధాత్రి విలేకరి వివరణ కోరగా.... అది ప్రభుత్వ భూమి అయితే ఖచ్చితంగా కాపాడి తీరుతామని, కబ్జాకు గురైన ఆ భూమి విచారణ లో ప్రభుత్వ భూమి అని తేలితే చుట్టూ పెన్సింగ్ వేస్తామని,సూచిక బోర్డును సైతం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అన్నారు.

### స్థానిక కౌన్సిలర్ పార్వతి విజయను వివరణ కోరగా....



భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాంతంలోని సర్వే నెంబర్ 7 లో గల ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ ప్రజా ప్రతినిధి తమ్ముడు కబ్జా చేస్తున్నాడని తెలిసిందని అన్నారు.
మందమర్రి ఎమ్మార్వో కు సైతం సమాచారం అందించామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే వివేక్ కు కూడా సమాచారం అందించామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు

### తేల్చిచెప్పిన ఎర్రబెల్లి దయాకర్ రావు




**హైదరాబాద్, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు..పార్టీని కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు.
వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. ఇతర పార్టీల్లోకి వెళ్లే ముచ్చటనే లేదని స్పష్టంగా చెబుతున్నాను. బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేస్తాను. ప్రతిపక్షంలో కూడా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. చాలా మంది సీఎంలను కూడా ఎదుర్కొన్నాను. పార్టీలోకి రాకపోతే వర్ధన్నపేటను ఎస్సీ రిజర్వ్‌డ్ చేస్తాను.. ఎక్కడ పోటీ

4 లో

## మా అమ్మను కలిసేందుకు అనుమతించండి

### ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. కవిత అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య.. సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత.. సోదరుడు ప్రశాంత్ రెడ్డిలను కలుసుకునేందుకు న్యాయస్థానాన్ని కవిత అనుమతి కోరారు. ఈ క్రమంలో తల్లీ, కుమారులు, కుటుంబసభ్యులను కలిసేందుకు కవితను న్యాయస్థానం అనుమతించింది.
అయితే.. ఈడీ కస్టడీకి అనుమతించిన శనివారం రోజు భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావు, కజిన్ బ్రదర్స్ పి శ్రీధర్, ప్రణీత్ కుమార్, పీఏ శరత్ చంద్రలను కలుసుకునేందుకు కోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న ఏడు రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బంధువులను కలుసుకునేందుకు కవితకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎక్కువ మందిని కలవడం వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని ఈరోజు కవిత తాజా పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ముందుగా అనుమతించిన వారిలో కేటీఆర్ పేరుతో పాటు తల్లి, కుమారులు, సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్ రెడ్డి కలిసేందుకు అనుమతించాలని కవిత తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఆ మేరకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరపు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని కవిత తరపున న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు.



## మున్సిపాలిటీలో అవినీతి చేప

- తప్పుడు పత్రాలతో పదోన్నతి
- ప్రభుత్వాన్ని అధికారులను మోసం చేస్తున్న అధికారి
- ఆధారాలతో సహా బయటపెట్టిన పట్టించుకోని పై అధికారులు
- మరి అధికారుల నిర్లక్ష్యం లేక అండదండలా




**సిద్దిపేట, నేటిధాత్రి:**
తనదైన రీతిలో అటు ప్రభుత్వాన్ని ఇటు అధికారులను మోసం చేస్తూ తప్పుడు పత్రాలు సృష్టించి పదోన్నతి పొంది నన్ను ఎవరు ఏం చేస్తారులే అధికారులు నాకు అండగా ఉండగా నాకేం అంటూ విచ్చలవిడిగా రెచ్చిపోతున్న ఒక మున్సిపల్ అధికారి వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిద్దిపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం శ్రీనివాస్ రెడ్డి అసలు బాగోతం ఇది. అతను సిద్దిపేటకు వచ్చిన కొద్ది కాలంలోనే అతనిపై ఎన్నో అనుమానాలు ఆరోపణలు గుప్పుమన్నాయి. అతను న్యాయబద్ధకంగా రూల్స్ పాటించకుండా తప్పుడు పత్రాలను సృష్టించి పదోన్నతి పొందాడని గుసగుసలు వినిపించాయి. దీనిపై కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ ప్రెసిడెంట్ షాదుల్ వివరాలు కావాలని 2020 సెప్టెంబర్ 27న సమాచార హక్కు చట్టం ద్వారా అతని ఉద్యోగానికి మరియు పదోన్నతికి సంబంధించిన అన్ని అర్హత పత్రాలు వివరాలు తెలుపాలని దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఏం ప్రయోజనం లేకుండా పోయింది. తదుపరి 27

3 లో

## తెలంగాణలో మరో రెండురోజులు గాలివానలు..!

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో గడిచిన మూడురోజులుగా వడగండ్ల వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల ఈదురుగా లులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. అకాల వర్షాలకు అన్నదాతలకు భారీగా నష్టం కలుగుతు న్నది. మామిడి, జామ, మక్క, జొన్న తదితర పంటలకు భారీగా నష్టం కలిగిస్తున్నాయి. అయితే, రాగ ల మరో రెండురోజులు రాష్ట్రంలో ఈదురు గాలు లతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరా బాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.
ఈ మేరకు పలు జిల్లాల్లకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి బుధవారం వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదిలా బాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజా మా బాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీం నగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుము లు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం చెప్పింది. గంటకు కిలోకు 30-40 కిలోమీటర్ల వేగం తో గాలు లు వీచే అవకాశం ఉందని తెలిపిం ది. బుధ వారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, నిజామా బాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
20-03-2024 బుధవారం

# రెండో రోజు పదో తరగతి పరీక్షల్లో నలుగురు విద్యార్థులు డిబార్

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలం కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు విద్యార్థులు కాపీయింగ్ పాల్పడగా స్క్వాడ్ నలుగురు విద్యార్థులాను డిబార్ చేయడం జరిగింది.



# ప్రభుత్వ భూమిపై కన్నేస్తే "పాలం" వశం కావల్సిందే..?

- ప్రభుత్వం మారగానే "కండువా మార్చాడు".... "కబ్జాలు" మొదలుపెట్టాడు..?
- తన అక్రమాలను "వివేకం"గా కప్పేశాడు?
- స్థానిక ఎమ్మెల్యే వివేక్ కి కూడా సమాచారం అందించాం.."స్థానిక కౌన్సిలర్"
- ఎంక్వయిరీ చేసి తక్షణమే చర్యలు తీసుకుంటాం.."తాసిల్దార్"
- విలువైన ప్రభుత్వ స్థలంపై కన్నేసి పార్టీ మారిన నాయకుడు

**మంచిర్యాల, రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జా కావాల్సిందేనా ?..... ఆ భూమి కాస్త "పొలం"వశం కావాల్సిందే నా? అని క్యాతనపల్లి పుర ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.పుర ప్రజల అనుమానమే నిజమవుతున్నట్లు తెలుస్తోంది. అందుకు నిదర్శనమే పుర పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని సర్వే నెంబర్ సెవన్ లోగల ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అధికార పార్టీ నాయకుడే తెర వెనకుండి తతంగమంతా నడిపిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకుడు ప్రభుత్వం మారగానే మళ్లీ పార్టీ మారి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మారినా సరే మా అధికారం మాత్రం పోదు అనే దురాలోచనలో నాయకుడు ఉన్నట్లు తెలుస్తోంది... తెర ముందు తమ్ముడిని నిలిపి తెరవ వెనక తతంగమంతా నడిపిస్తున్నాడని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. భూమిని చదును చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి ఆక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఆ స్థలం కాలనీవాసులు చెత్త వేసేందుకు ఉపయోగించినట్లు తెలుపుతున్నారు.కానీ ఆ స్థలం మాదే అంటూ ఒక పేపర్ సృష్టించి రౌడీలను మోహరించి స్థలాన్ని కబ్జా చేస్తున్నారని కాలనీ ప్రజలు అంటున్నారు. రాత్రికి రాత్రి జేసిబి నీ పెట్టి భూమిని చదును చేసి పెన్సింగ్ వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ భూమి ప్రభుత్వ భూమి అని ప్రజలు వెళ్లి అడగగా రౌడీలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని కాలనీ ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాతనపల్లి మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డుల్లో కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికార యంత్రాంగం సర్వశక్తులు వడ్డింది. ప్రస్తుత ప్రభత్వ హయాంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా సరే సంబంధిత అధికారులు ఇటువైపు ఎందుకు రాలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో కబ్జాలు చేసేందుకు విశ్వప్రయత్నం చేసి విఫలమైన కొంతమంది ఇప్పుడు తిరిగి ఆభూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వారి ప్రయత్నాలకు బడా నాయకులు సైతం ఆపన్న హస్తం అందిస్తున్నట్లు తెలిసింది.అందులో భాగంగానే భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని సులభ్ కాంప్లెక్స్ సమీపంలో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు తెలుస్తోంది. కబ్జాకు గురవుతున్న భూమి పక్కననే గతంలో ప్రభుత్వ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డును సైతం ఏర్పాటు చేశారు.21 వవార్డులో కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు చర్యలు తాసుకోవాలని, మిగతా వార్డుల్లో సైతం ప్రభుత్వ భూమిని రక్షించేందుకు ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వభూములు కబ్జాచేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం మారితే మా తలరాతలు మారుతాయని అనుకున్నామని కానీ ధనార్జనే ధ్యేయం గా భూ ఆక్రమణలకు నాయకులు పాల్పడుతున్నారని స్థానిక ప్రజలు వాపోతన్నారు. కబ్జాలు చేసే వారిని పార్టీలో చేర్చుకోవడంపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రుమంటున్నారు. నిన్నటి వరకు మేము పోరాడింది ఈ భూ భాకాసురల పైనేనని మళ్లీ తిరిగి పార్టీలో చేరి అదే పని చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఏ పార్టీ నాయకులైనా సరే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని స్థానిక చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని పుర ప్రజల కోరుతున్నారు.

## ప్రభుత్వ భూమి అయితే కాపాడుతాం : మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని 21 వ వార్డు భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా లోని సులబ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయంపై మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్ ను నేటిధాత్రి విలేకరి వివరణ కోరగా.... అది ప్రభుత్వ భూమి అయితే ఖచ్చితంగా కాపాడి తీరుతామని, కబ్జాకు గురైన ఆ భూమి విచారణ లో ప్రభుత్వ భూమి అని తేలితే చుట్టూ పెన్షింగ్ వేస్తామని,సూచిక బోర్డును సైతం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అన్నారు.



స్థానిక 21 వ వార్డ్ కౌన్సిలర్ పార్వతి విజయ.

## స్థానిక కౌన్సిలర్ పార్వతి విజయను వివరణ

భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాంతంలోని సర్వే నెంబర్ 7 లో గల ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ ప్రజా ప్రతినిధి తమ్ముడు కబ్జా చేస్తున్నాడని తెలిసిందని అన్నారు. మందమర్రి ఎమ్మార్వో కు సైతం సమాచారం అందించామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే వివేక్ కు కూడా సమాచారం అందించామని అన్నారు.



స్థానిక 21 వ వార్డ్ కౌన్సిలర్ పార్వతి విజయ..

# జనశక్తి నక్సలైట్ పేరుతో ప్రజలను భయపెడుతూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- రిమాండ్ కి తరలింపు
- వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి

**కొనరావుపేట, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల కేంద్రంలో జనశక్తి నక్సలైట్ పేరుతో ప్రజలను బయబ్రాంతులకు గురి చేస్తూ పార్టీ ఫండ్ పేరిట డబ్బులు వసూళ్ళకి పాల్పడుతున్న చెన్నమనేని పురుషోత్తం రావు అనే వ్యక్తిని కోనరావుపేట పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బోయినపల్లి మాండలం కొదురుపాక గ్రామానికి చెందిన చెన్నమనేని పురుషోత్తం రావు అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత విప్లవ సంస్థ అయిన జనశక్తి అరుణోదయ సంస్థలలో పని చేస్తున్న అని అమాయక ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాలపడుతున్న చెన్నమనేని పురుషోత్తం రావు ని కోనరావుపేట పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను



భయబ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలుకు పాల్పడే వారి సమాచారం,జనశక్తి పెరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరించే వారి సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని జిల్లా పోలీస్ కార్యాలయంలో సమాచారం అందివ్వలని వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# కవిత అరెస్టు పెద్ద నాటకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాగ్యరాజ్...



**కొల్చారం,(మెదక్ ), నేటిధాత్రి:**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు పెద్ద నాటకమని. చేగుంట మండలం చందాయిపేట మాజీ సర్పంచ్ స్వర్ణలత , కాంగ్రెస్ జిల్లా నాయకులు భాగ్యరాజ్ అన్నారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ తండ్రిగా కేసీఆర్ ఇంకా ఇప్పటివరకు రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. కెసిఆర్ మోదీ మౌనం వెనుక, రెండు పార్టీలు ఒకటే నని తెలుసుపోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇద్దరు కలిసి చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న పార్లమెంట్ రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్తానన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క సారథ్యంలో 17 పార్లమెంట్ స్థానాలకు17 కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని భాగ్యరాజ్ ధీమా వ్యక్తం చేశారు.


# రంగాపురం రహదారి పొంచి ఉన్న ప్రమాదం



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
సాయనపల్లి నుండి దామరతోగు మార్గ మధ్య రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి నాలుగు సంవత్సరాలు అవుతున్న అధికార్లు, నాయకులు ఎవరు స్పందించడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వి.సి దొర ఆరోపించారు.మేడారం జాతర సమయంలో తుతు మంత్రంగా మరమ్మతులు చేసి అసలు ప్రమాద ప్రాంతాన్ని మరిచిపో యారన్నారు. నాయకులు, అధికార్లు రంగాపురం ,గుండాల ప్రధాన రహదారి కనుక బారి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే ఉన్నత అధికారులు సొరవ తీసుకొని రోడ్డు పనులు మొదలు పెట్టాలన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వివేక్

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల మాజీ సర్పంచ్ గొనే సుమలత నర్సయ్య అన్న కూతురు ఆద్యశ్రీ సుధాకర్ వివాహ వేడుకలో సోమవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొని పట్టు వస్త్రాలు బహుకరించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈ వేడుకలో జైపూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# గుల్లకోట అంగన్ వాడి కేంద్రం 1లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**ఎండపల్లి, నేటిధాత్రి:**
జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం 1,లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్షోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. బాలింతలు, పిల్లలకు పోషణ లోపం నుండి ఎలా విముక్తి పొందాలో పోషణ పక్వాడ్ ద్వారా అవగాహన కల్పించారు. సరైన పోషకాహారం తీసుకుని పిల్లలు, బాలింతలు మెరుగైన శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన,



అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్ వాడి కేంద్రం 1, ఉపాధ్యాయురాలు పొడేటి సువర్ణ బాలింతలు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి స్మారకార్థంగా సిమెంట్ బెంచీల బహు కరణ

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలకు స్థానిక మాజీ సర్పంచ్ కందగట్ల రవి తన తండ్రి కందగట్ల సమ్మయ్య స్మారకార్థం 12వేల విలువ కలిగిన 4 సిమెంట్ బెంచీలను మంగళవారం బహుకరించారు. పాఠశాలలో ప్రతినెల రెండవ ఆదివారం పేరెంట్స్ విజిటింగ్ సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూర్చోవడానికి పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానిక ప్రిన్సిపాల్ మోతే రాజ్ కుమార్ సిమెంట్ బెంచీల విషయమై మాజీ సర్పంచ్ కందగట్ల రవి దృష్టికి తీసుకెళ్లగా



వెంటనే స్పందించిన రవి తన తండ్రి స్మారకార్థం 4 బెంచీలను పాఠశాలకు బహుకరించారు. మాజీ సర్పంచ్ రవికి ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, వల్పదాసు సదాశివుడు, గాజుల రవి, కొత్తపల్లి రవి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు

**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:**
పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన పదవ తరగతి రెండో రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్చారం లోని సెంటర్ ఏలో 192 మందికి 192 మంది విద్యా ర్థులు, సెంటర్ బీలో 124 మందికి 124 మంది విద్యా ర్థులు, రంగంపేటలోని సెంటస్ఏలో 190 మందికి 190 విద్యార్థులు, సెంటర్ బీలో 80 మంది విద్యార్థులకు 80 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాసినట్లు వివరించారు. మొత్తం 586 మంది విద్యార్థులకు గాను 586 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు.

# నల్ల బెల్లం పటికి నవ సాగరం అమ్మే వారిపై ఎక్సైజ్ నిగా

**వనపర్తి నేటిదాత్రి:**
వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తా హనుమాన్ టెక్డి గాంధీ చౌక్ కొత్త బస్టాండ్ కర్నూల్ రోడ్డు పాత బస్టాండ్ ఇంకా ఇతర ప్రాంతాలలో నల్ల బెల్లం సారాకు ఉపయోగపడే పటికి నవ సాగరం వ్యాపారస్తులు సారా చేసేవారికి అమ్మిన చొ బైండవర్ కేసు లు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు ఎక్సైజ్ శాఖ నిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు . కిరాణం వ్యాపారులు 10 కిలోల బెల్లం ఎవరికైనా వినియోగిస్తే వారితో ఆధార్ ఐడి ప్రూఫ్ తీసుకోవాలని ఆయన కోరారు కిరాణా%శీ% వ్యాపారస్తులు నల్ల బెల్లం పటికి నవ సాగరం అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు సారాకు ఉపయోగపడే వస్తువులు ప్రభుత్వం నిషేధించిందని ఆయన తెలిపారు

# ఎల్లమ్మ తల్లి విగ్రహ, పున ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్!!

**జగిత్యాల, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజరాం గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అమ్మవారి విగ్రహం పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని మొక్కుకొని ముడుపు కట్టానని, అమ్మవారి దయతో, ప్రజల దీవెనతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఎటువంటి విఘ్నాలు రాకుండా అమ్మవారు చల్లగా చూడాలని మొక్కుకున్నానని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన,రాష్ట్ర ప్రజలపై అమ్మవారి చల్లని దీవెనలు




ఎల్లవేళల ఉండాలని కోరుకుంటున్నట్టు,ఆలయ అభవృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగణభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, ఎంపీటీసీ గంగాధర్, అప్పం తిరుపతి సుముక్ మహేందర్,రంగు అశోక్ ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర భీమయ్య గౌడ్, స్థానిక నాయకులు ఎండపల్లి మురళి,గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
20-03-2024 బుధవారం



# నెక్కొండ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్



**నెక్కొండ, నేటిధాత్రి:**
నెక్కొండ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు .ప్రస్తుతం నెక్కొండలో పనిచేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వెళ్లారు. బదిలీపై నెక్కొండకు ఎంపీడీవో గా వచ్చిన ప్రవీణ్ కుమార్ నర్సంపేట మండల పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ గా పనిచేస్తు నెక్కొండ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఏసిఎస్ వైస్ చైర్మన్

♦ఎమ్మెల్యే దొంతి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి చేరికలు

**నర్సంపేట, నేటిధాత్రి:**
దుగ్గొండి మండలం నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ గుడిపల్లి ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ,దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి ల అధ్వర్యంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులైన పలువురు బిఆర్ఎస్ నాయకుల వలసలు పెరుగుతున్నాయని అన్నారు.పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికీ తగిన న్యాయం చేస్తానని ఎమ్మెల్యే దొంతి హామీ ఇచ్చారు..

ఛ నాచినపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వివరాలు...

పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుడిపల్లి ధర్మారెడ్డి ,బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, రూపిక శ్రీనివాస్,ఓరుగంటి తిరుపతి,
వేముల రవీందర్ రెడ్డి,నల్లూరు నరోత్తం రెడ్డి,అడ్ర సురేందర్ రెడ్డి,చెన్నూరు కృష్ణారెడ్డి,నల్ల భాస్కర్ రెడ్డి,గాదం రాయకొమురు,మెరుగు రంగారెడ్డి,గుడిపల్లి మోహన్ రెడ్డి, నగరబోయిన రవి,ముసుకుల స్వామి రెడ్డి,బైరెడ్డి నారాయణరెడ్డి, అంద్ర సుదర్శన్ రెడ్డి,గుండెబోయిన మల్లయ్య,కన్నబోయిన



సారయ్య,గుండెబోయిన మల్లయ్య, చెన్నూరి రాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మట్ట రాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య, శ్రీరామోజు ప్రభాకర్,బీసీ సెల్ అధ్యక్షులు మట్ట రమేష్, మండల ఉపాధ్యక్షులు మట్ట చిన్న దయాకర్, జటబడిన సురేష్, రేముడాల దామోదర్ రెడ్డి,చెన్నూరి అచ్చిరెడ్డి, గోవిందు మురారి,ఇజ్జగిరి నరేష్,జెట్టి ప్రశాంత్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్థికస్థోమత లేక అవస్థలు

▸▸బాలుడి ఆపరేషన్ కు ఐదు లక్షల ఖర్చు
▸▸దాతలు ఎవరైనా ఉంటే ఆదుకోవాలని కోరుతున్న తల్లిదండ్రులు అశ్విత వెంకటేష్





**పరకాల నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ అశ్విత అనే నిరుపేద తల్లిదండ్రులకు పెద్ద కష్టం వచ్చిపడింది.ఏడాది వయస్సున్న కుమారుడు మాహాన్ పుట్టిన నెల రోజులలోనే తలకు ఏర్పడిన గడ్డ ప్రాణాంతకంగా మారడంతో ఆపరేషన్ చేయాలనీ డాక్టర్ లు అన్నారు.వెంకటేశ్,అశ్వితలు ఇరువురు నిరుపేద కుటుంబానికి చెందినవారే వెంకటేశ్ పరకాల పట్టణంలో చిన్న ప్రైవేటు ఉద్యోగం చేస్తు జీవనం కొనసాగిస్తున్నా రు.బాలుడి మెదడులో రక్తం గడ్డకట్టడం వల్లనే కణితి పెరుగుతో ందని, హైదరాబాద్ కి తీసుకెళ్లి చికిత్స చేయించాలని డాక్టర్ లు సూచించారు.తల్లిదండ్రులు అప్పులు చేసి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మూడుసార్లు శస్త్రచికిత్స చేయించిన ఫలితం లేకుండా పోయింది.లక్షల అప్పులు చేసి పలు సార్లు వైద్య శస్త్ర చికిత్సలు చేయించారు అయినప్పటికీ నయం కాకపోగా రోజు రోజుకూ పరిస్థితి ఇబ్బంది కరంగా మారడంతో వైద్యులను సంప్రదించగా మళ్ళీ ఆపరేషన్ చేయాలని అందుకు ఐదు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్ లు తెలిపారు.మరోసారి శస్త్ర చికిత్స చేయించే ఆర్థిక స్తోమత లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.ఎవరైనా దాతలు ముందుకువచ్చి సహాయం చేస్తే తమ కుమారుడిని కాపాడుకుంటామని దాతలు ఉంటే 7075419300 నంబరును సంప్రదించాలని దంపతులు కోరారు.

# మహేశ్వం చెక్ పోస్ట్ ను సందర్శించి సిపి

**నర్సంపేట, నేటిధాత్రి:**
త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ అందుకు సంబంధించిన ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ,ఎన్నికల కమిషన్ అధ్వర్యంలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినది.ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా నర్సంపేట పట్టణ సమీపంలోని మహేశ్వరం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ఏర్పాట్లతో పాటు, తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి



తెలుసుకున్నారు.తనిఖీల్లో వాహనాలను,అనుమానితులను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన ఆవుల దిలీప్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న శ్రీ మహేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యులు మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు దిలీప్ కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సంఘం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# వీధి డ్రైనేజీ కాలువలు నిండి ఇండ్లలోకి వస్తున్న మురికి నీరు




♦అధికారులు వెంటనే పట్టించుకోవాలి

**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటి ధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ఇండ్ల మధ్యలోకి మురికి నీరు చేరి ప్రజల రోగాల బారిన పడేస్తుంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీణవంక మండల కేంద్రంలో గత నెల రోజుల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ డ్రైనేజీలు పూర్తిగా తొలగించడం వల్ల రెండు రోజులు కురిసిన వర్షానికి ఇండ్ల మధ్యలో డ్రైనేజ్ నిండి మురికి నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు బెడద ఎక్కువ అయింది . వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ఇండ్ల మధ్యలోకి మురికి నీరు రాకుండా చూడాలని ప్రజలు అధికారులను గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.




♦తప్పుడు పత్రాలతో పదోన్నతి
♦ప్రభుత్వాన్ని అధికారులను మోసం చేస్తున్న అధికారి
♦ఆధారాలతో సహా బయటపెట్టిన పట్టించుకోని పై అధికారులు
♦మరి అధికారుల నిర్లక్ష్యం లేక అండదండలా

**సిద్దిపేట జిల్లా, నేటిధాత్రి:**
తనదైన రీతిలో అటు ప్రభుత్వాన్ని ఇటు అధికారులను మోసం చేస్తూ తప్పుడు పత్రాలు సృష్టించి పదోన్నతి పొంది నన్ను ఎవరు ఏం చేస్తారులే అధికారులు నాకు అండగా ఉండగా నాకేం అంటూ విచ్చలవిడిగా రెచ్చిపోతున్న ఒక మున్సిపల్ అధికారి వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిద్దిపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం శ్రీనివాస్ రెడ్డి అసలు బాగోతం ఇది. అతను సిద్దిపేటకు వచ్చిన కొద్ది కాలంలోనే అతనిపై ఎన్నో అనుమానాలు ఆరోపణలు గుప్పుమన్నాయి. అతను న్యాయబద్ధకంగా రూల్స్ పాటించకుండా తప్పుడు పత్రాలను సృష్టించి పదోన్నతి పొందాడని గుసగుసలు వినిపించాయి. దీనిపై కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ ప్రెసిడెంట్ షాదుల్ వివరాలు కావాలని 2020 సెప్టెంబర్ 27న సమాచార హక్కు చట్టం ద్వారా అతని ఉద్యోగానికి మరియు పదోన్నతికి సంబంధించిన అన్ని అర్హత పత్రాలు వివరాలు తెలుపాలని దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఏం ప్రయోజనం లేకుండా పోయింది. తదుపరి 27 అక్టోబర్ 2022 రోజున మొదటి అప్పిల్ సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకున్నాడు. ఆయనను కూడా సమాచారం అందించలేదు ఎక్కడ వీళ్ళ అవినీతి బయటపడుతుందోనని కావాలనే సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు.సదరు అధికారినీ వివరణ అడగగా సదరు అధికారి 1996లో డిపార్ట్మెంటల్ టెస్ట్ 146 148 రెండు పాస్ అయ్యానని వివరణ ఇచ్చారు. కానీ వాటికి సంబంధించిన సమాచారం మాత్రం ఇవ్వలేకపోయారు. కావున టిఎస్పిఎస్సి కి ఇతని వివరాలు కావాలని డిసెంబర్ 22న సహ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా వారు ఏపి పీఎస్సీ నీ సమాచారం కోరమని సమాధానం ఇచ్చారు. తదుపరి 27 జనవరి 2023న ఏపీపీఎస్సీ కి సహా చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా వారు స్పందించి 1996లో 146 148 రాసిన వారి పాసైన వారి హాల్ టికెట్ నెంబర్ తో సహా సమాచారం అందించారు. కానీ అందులో సిద్దిపేట మున్సిపల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం శ్రీనివాస్ రెడ్డి కేవలం 148 మాత్రమే పాస్ అయ్యారని 146 పాస్ కాలేదని స్పష్టంగా తెలిసింది. కానీ అధికారులను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తప్పుడు పత్రాలు సృష్టించి పదోన్నతికి అర్హతలు లేకున్నా కూడా మోసపూరితంగా వ్యవహరించి పదోన్నతి పొందారని పై అధికారులకు గతంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మరియు సంపత్ కుమార్ నూతనంగా వచ్చిన కమీషనర్ ప్రసన్న రాణి కి కుడ



ఆధారాలతో సహా తెలిపిన కూడా ఇతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఒక తప్పుడు అధికారికి ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా పై అధికారులు ఎందుకు తప్పుడు అధికారికి వత్తసు పలుకుతున్నారో ఆ అధికారికి భయపడుతున్నారా.? లేక అమ్ముడుపోయారా. ? అనే చాలా రకాల అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దీనిపై 07 జూన్ 2023న ప్రిన్సిపల్ ఆఫీస్ సెక్రటరీ మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయానికి మరియు కమిషనర్ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ కార్యాలయానికి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనీ దానికి వారు తగిన సమాచారం దరఖాస్తుదారునికి అందించాలని అలాగే తగిన విచారణ జరిపించి వెంటనే విచారణ కాపీలు అందించమని తగు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. అయినను కూడా సిద్ధిపేట మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు తప్పు చేసిన అధికారికి వత్తాసు పలుకుతూ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తప్పుడు అధికారికి వత్తాసు పలుకుతూ అతని పదవి విరమణ కాలం ముగిసేంతవరకు కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మరియు పై అధికారులు స్పందించి మేనేజర్ పై విచారణ జరిపి అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అతనికి వత్తాసు పలుకుతూ అతని కాపాడుతూ వచ్చిన పై అధికారులను సైతం



వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ ప్రెసిడెంట్ షాదుల్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేసైన తప్పుడు అధికారిపై చర్యలు తీసుకునే విధంగా న్యాయ పోరాటం చేస్తానని హెచ్చరించారు...

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: హరీశ్ రావు



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసిందన్నారు. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని చెప్పారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

'ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

గతంలో అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారు. అక్కడికక్కడే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారు.

రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. రాజకీయాలు తప్ప, రైతు ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్.. ఇప్పటికైనా మేల్కొని అన్నదాతకు అండగా నిలవాలి. జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అచనా వేయడంతో పాటు, ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు



చేయనివ్వకుండా చేస్తానని రాజశేఖర్ రెడ్డి బెదిరించారు. ఎంపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి లాగేందుకు ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నం చేశారు. కానీ తనను పాలకుర్తి ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు. పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటాను అని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు.

# ప్రజావాణికి తాత్కాలిక బ్రేక్

## ఎన్నికల ఫలితాల తరవాత తిరిగి ప్రారంభం

**హైదరాబాద్, నేటిధాత్రి:**


తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తీసుకున్న నిర్ణయాలలో ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి డిసెంబర్ శ్రీకారం చుట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు.

మే 13న రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నాది. జూన్ 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనున్నారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 6న ఎన్నికల పక్రియ అధికారికంగా ముగుస్తుంది. దాంతో జూన్ 7 నుంచి తిరిగి ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగించనున్నట్లు నోడల్ అధికారి వెల్లడించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేవారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూముల సంబంధిత సమ్యలు, ధరణి, ఆరోగ్యం, నిరుద్యోగం అంశాలపైనే ప్రజలు ప్రభుత్వానికి ఎక్కువ వినతిపత్రాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. వారానికి రెండు రోజులు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోంది. మంగళవారం, శుక్రవారాల్లో కచ్చితంగా ప్రజావాణి నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే నిర్ణయించారు. ఆ రెండు రోజుల్లో జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్‌కు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకునేవారు.

# జగిత్యాల జిల్లాలో గోడ కూలి నాలుగేళ్ల బాలుడి మృతి

**జగిత్యాల జిల్లా, నేటిధాత్రి:**

జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గోడ కూలి నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. అ విషాదకర సంఘటన మేడిపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మేడిపల్లిలోని పౌల్ట్రీ ఫాం నిర్మాణ పనులు జరుగుతుండగా కాంక్రిట్ మిక్సర్ వాహనం ఢీకొనడంతో గోడ కూలిపోయింది. అయితే గోడకు అవతలి వైపు ఆడుకుంటున్న బాలుడిపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాదు. బాలుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రాయబరేలిపై బీజేపీ వ్యూహాత్మక అడుగులు

- నూపుర్ శర్మన్ బరిలో దింపుతారని ప్రచారం
- రాయబరేలీ కాంగ్రెస్ అభ్యర్థిపై అనిశ్చిత
- అమేథీలో మరోమారు పోటీ చేస్తున్న స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

యూపిలోని రాయబరేలిపై ఇజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గతంలో సోనియా ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా నుపుర్ శర్మకు ఈ స్థానంలో బీజేపీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఆప్ అధినేత, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై నుపుర్ శర్మ గత ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో నుపుర్ 31 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓ టీవీ ఛానెల్‌లో జరిగిన డిబేట్ లో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది పెను దుమారం రేపింది. తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ఆమెను బీజేపీ పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ విషయం అంతర్జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమైంది. ఈ పరిస్థితుల నడుమ రాయ్‌బరేలీ నుంచి నుపుర్‌కు బీజేపీ టిక్కెట్ ఇస్తుందనే ఊహాగానాలు హాట్ టాపిక్ గా మారాయి. గాంధీ కుటుంబానికి కంచు కోటగా భావిస్తున్న రాయ్ బరేలీలో కాంగ్రెస్ తరపున బలమైన అభ్యర్థులు లేకపోవడంతో బీజేపీ అభ్యర్థి నుపుర్ శర్మ సునాయాసంగా విజయం సాధిస్తారనే అంచనాలు మొదలయ్యాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని గతంలో వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఎలాంటి అధికార ప్రకటన విడుదల కాలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు గెలవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం బీజేపీ, మిత్రపక్షాలు ఒక్కో సీటుపై ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నాయి. జనాభా పరంగా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. 2019లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ విజయం సాధించారు. 2004 నుంచి వరసగా ఎన్నికల్లో గెలుస్తున్నారు. కానీ ఈ ఏడాది లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. అయితే ఈ ఎన్నికలకు ముందే ఆమె రాజ్యసభకు వెళ్లారు. దీంతో బరేలీ భవితవ్యంపై దేశవ్యాప్తంగా చర్చలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ ఉత్తరప్రదేశ్‌లో రాయ్‌బరేలీ, అమేథీ లోక్‌సభ స్థానాలు గాంధీ-నెహ్రూ కుటుంబానికి కంచుకోటలుగా ఉండేవి. కానీ 2019 లోక్‌సభ ఎన్నికల సమయం నుంచి పరిస్థితి మారింది. కంచుకోటకు బీటలువారాయి. ఆ ఎన్నికల్లో అమేథీలో రాహుల్ గాంధీ ఓటమి పాలవగా, సోనియా గాంధీ అతికష్టం మీద రాయ్‌బరేలీ నుంచి గట్టెక్కారు. అయితే అదృష్టావశాత్తూ రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి కూడా పోటీ చేయడంతో అక్కడ గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టగలిగారు. ఇప్పుడు ఆయన కేరళను తన రాజకీయ స్థావరంగా మార్చుకున్నారు. రాయ్‌బరేలీ స్థానం నుంచి లోక్‌సభ ఎంపీగా పనిచేసిన సోనియా గాంధీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై రాజ్యసభ సభ్యురాలుగా మారారు. అటువంటి పరిస్థితిలో ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని, అలాగే రాహుల్ గాంధీ తన పాత సీటు అమేథీ నుండి కూడా బరిలోకి దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇద్దరూ యూపీ నుంచి పోటీ చేయడానికి నిరాకరించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమ సాంప్రదాయ స్థానాల నుండి గాంధీ కుటుంబంలోని సభ్యులెవరూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టమైంది. రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. పార్టీ ప్రకటించిన తొలి జాబితాలోనే ఆయన పేరు వాయనాడ్ నుంచి పేర్కొన్నారు. గాంధీ కుటుంబానికి దూరమైన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి అమేథీ, రాయ్ బరేలీ స్థానాలపై పడింది. అక్కణ్ణుంచి ఎవరు పోటీ చేస్తారు? కాంగ్రెస్ ఎవరిని నిలబెడుతుంది? అన్నది ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. నెహ్రూ-గాంధీ కుటుంబానికి అమేథీ, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాలతో భావోద్వేగ సంబంధం ఉంది. రాయ్‌బరేలీతో నెహ్రూ-గాంధీ కుటుంబానికి నాలుగు తరాల బంధం ఉండగా.. అమేథీ సీటుతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం 1977లో సంజయ్ గాంధీ ఎన్నికలలో పోటీ చేసిన నాటిది. ఫిరోజ్ గాంధీ రాయ్ బరేలీ నుండి ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ దానిని తన కార్యక్షేత్రంగా చేసుకున్నారు. మొదట సంజయ్ గాంధీ, ఆ తర్వాత రాజీవ్ గాంధీ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. తాజాగా సోనియా గాంధీ, రాహుల్ అమేథీని తమ కార్యక్షేత్రంగా చేసుకున్నారు. అయితే అమేథీలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయి ఐదేళ్లవుతోంది. కానీ ఆ ఓటమి మిగిల్చిన గాయం నుంచి అటు కాంగ్రెస్, ఇటు గాంధీ కుటుంబం ఇంకా కోలుకోలేదు. దీంతో అమేథీతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం, భావోద్వేగ సంబంధం మునుపటిలా లేదు. అందుకే రాహుల్ గాంధీ ఇప్పుడు వయనాడ్ స్థానం నుంచి మాత్రమే పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. స్వాతంత్ర్యం తరువాత, ఫిరోజ్ గాంధీ రాయ్‌బరేలీ నుండి మొదటి ఎంపీ. దీని తర్వాత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాయ్‌బరేలీని తన కార్యక్షేత్రంగా చేసుకుని 1967 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత 1971 ఎన్నికల్లో కూడా ఇందిరా గాంధీ ఇక్కడ నుండి గెలిచారు. కానీ 1977లో ఆమె జనతా పార్టీకి చెందిన రాజనారాయణ చేతిలో ఓడిపోయారు. 1980 లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా గాంధీ రాయ్‌బరేలీతో పాటు నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని మెదక్ నుంచి కూడా పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు. అయితే ఆమె రాయ్‌బరేలీ స్థానానికి రాజీనామా చేసి మెదక్ స్థానం నుంచి ఎంపీగా కొనసాగారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ఎన్నడూ రాయ్ బరేలీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయలేదు. అంతే కాదు, గాంధీ కుటుంబంలోని ఏ సభ్యుడు కూడా రాయ్ బరేలీ స్థానం నుండి సుమారు 43 సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ కుటుంబానికి కానీ దూరపు బంధువులకు మాత్రమే టిక్కెట్ ఇచ్చింది. ఇప్పుడు రాహుల్ గాంధీ అమేథీలో ఓటమి తర్వాత ఇందిర నడిచిన బాటలోనే నడవాలని భావిస్తున్నారు. ఇందిరాగాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టిన తర్వాత, అరుణ్ నెహ్రూ కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ఎంపీ అయ్యారు. అరుణ్ నెహ్రూ మోతీ లాల్ నెహ్రూ బంధువు భాయ్ శ్యామ్ లాల్ నెహ్రూ మనవడు. ఇదీ గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం. రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అరుణ్ నెహ్రూ ఆయనకు సలహాదారుగా ఉన్నారు. కానీ తరువాత కాంగ్రెస్‌ను వీడి వీపీ సింగ్‌తో పాటు చేరారు. అరుణ్ నెహ్రూ 1981, 1984లో రాయ్‌బరేలీ నుంచి ఎంపీ అయ్యారు. ఆయన జనతాదళ్‌లో చేరినప్పుడు కాంగ్రెస్ షీలా కౌల్‌కు టికెట్ ఇచ్చింది. షీలా కౌల్ ఇందిరా గాంధీ మామ భార్య. షీలా కౌల్ 1989, 1991లో రాయ్‌బరేలీ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. షీలా కౌల్ తర్వాత, కాంగ్రెస్ 1996లో రాయ్‌బరేలీ నుంచి ఆమె కుమారుడు విక్రమ్ కౌల్‌ను అభ్యర్థిగా చేసింది, కానీ అతను గెలవలేకపోయాడు. దీని తర్వాత 1998లో కాంగ్రెస్ షీలా కౌల్ కుమార్తె దీపా కౌల్‌ను రాయ్‌బరేలీ నుండి అభ్యర్థిగా చేసింది, కానీ ఆమె కూడా గెలవలేకపోయింది. 1999లో కాంగ్రెస్ టిక్కెట్‌పై రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా గెలిచిన కెప్టెన్ సతీష్ శర్మకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చింది. కెప్టెన్ శర్మ గాంధీ కుటుంబానికి చెందినవాడు కాదు. కాకపోతే రాజీవ్ గాంధీకి స్నేహితుడు. తనను రాజకీయాల్లోకి రాజీవ్ గాంధీయే తీసుకొచ్చారు. 1991లో రాజీవ్ గాంధీ హత్య తర్వాత అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కెప్టెన్ సతీష్ శర్మకు కాంగ్రెస్ టికెట్ లభించింది. ఆ సమయంలో సోనియా గాంధీ రాజకీయాల్లోకి రావడానికి నిరాకరించారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ కెప్టెన్ శర్మను అమేథీ నుండి అభ్యర్థిగా చేసింది. కెప్టెన్ శర్మ 1991, 1996లో అమేథీ నుంచి గెలిచి ఎంపీగా ఉండి కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1998లో కూడా కెప్టెన్ శర్మ అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఎనిమిదేళ్ల పాటు గాంధీ కుటుంబంలో ఎవరూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇందిరా గాంధీ రాయ్‌బరేలీ స్థానాన్ని వదిలిపెట్టినప్పుడు, ఆమె తన స్థానంలో రాయ్‌బరేలీ నుంచి బయటి వ్యక్తులను నిలబెట్టకుండా తన బంధువులపై మాత్రమే నమ్మకం పెట్టుకున్నారు. 1999లో సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అమేథీ ప్రాంతాన్ని తన కార్యక్షేత్రంగా మార్చుకున్నారు. కెప్టెన్ సతీష్ శర్మ అమేథీ స్థానాన్ని వదిలిపెట్టి, రాయ్‌బరేలీని ఎంచుకున్నారు. సోనియా అమేథీ నుంచి ఎంపీగా, కెప్టెన్ శర్మ రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు, సోనియా గాంధీ అమేథీ సీటును రాహుల్ కోసం వదిలిపెట్టి, తాను స్వయంగా రాయ్ బరేలీకి మారారు. రాహుల్ గాంధీ అమేథీ నుంచి వరుసగా మూడు ఎన్నికల్లో విజయం సాధించగా, సోనియా గాంధీ రాయ్ బరేలీ నుంచి వరుసగా నాలుగు ఎన్నికల్లో విజయం సాధించారు. 2019లో రాహుల్ అమేథీ నుంచి ఓడిపోయినా, సోనియా రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించి ఎంపీగా కొనసాగారు. ఈ రెండు స్థానాలను గాంధీ-నెహ్రూ కుటుంబం వదులుకున్న ప్రతి సందర్భంలోనూ సమీప లేదా దూరపు బంధువులను బరిలోకి దింపిన ఆనవాయితీని ఈసారి కొనసాగిస్తారా లేక కొత్త సంస్కృతికి తెరలేపుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. 2024లో అమేథీ, రాయ్‌బరేలీ నుంచి గాంధీ కుటుంబంలో ఎవరూ పోటీ చేయడం లేదని స్పష్టమైంది. ఈ పరిస్థితుల్లో రాయ్‌బరేలీ, అమేథీ నుంచి అదృష్టాన్ని పరీక్షించుకునే ఆ నేతలు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. సమాజ్ వాదీతో సీట్ల పంపకంలో కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను తమ ఖాతాలోకే తీసుకుంది. ప్రియాంక గాంధీ రాయ్ బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయకపోతే గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉండే నాయకు రాలికి మాత్రమే టికెట్ ఇస్తారని తెలుస్తోంది. రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ ఎంపీగా ఉన్నప్పుడు ఆమె తరఫున నియోజకవర్గంలో ప్రతినిధిగా పనిచేసిన కిషోరి లాల్ శర్మకు టికెట్ ఇవ్వవచ్చని తెలుస్తోంది. కెఎల్ శర్మ ఎన్నికల సన్నాహాల్లో ఇప్పటికే బిజీగా ఉన్నారు. గత 20 సంవత్సరాలుగా రాయ్‌బరేలీలో సోనియా గాంధీ పనులన్నీ ఆయనే చూస్తున్నారు కాబట్టి ఓటర్లతో నూ సత్సంబంధాలున్నాయి. అమేథీలో కూడా గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉండే నాయకుడికే టికెట్ దక్కనుంది. ఈ జాబితాలో చాలా మంది పేర్లు వినిపిస్తు న్నాయి. చివరకు అవకాశం దక్కించుకునే ఆ వ్యక్తి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఢీకొట్టగలరా అన్నది వేచిచూడాలి.

# దమ్ముంటే మల్కాజ్‌గిరిలో స్థానికుడిని నిలబెట్టు..

## రేవంత్‌కు ఈటల రాజేందర్ సవాల్

**హైదరాబాద్, నేటిధాత్రి:** రేవంత్ రెడ్డి నీకు నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టు, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటలకు ఏం సంబంధం అని రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు. ఈ ప్రాంతంతో సంబంధం ఏంటని అంటున్నావు కదా.. నీకు నిజంగా దమ్ముంటే ఈ ప్రాంతం నుంచి ఒక ఎంపీ అభ్యర్థిని నిలబెట్టు. బయటి వ్యక్తిని నిలబెడితే నీ సంగతి చెప్తాం. రేవంత్‌కు దమ్ము లేదు. అభ్యర్థి కోసం వెతుకుతుండు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలట. ఈటల రాజేందర్‌ను తట్టుకోవాలంటే రూ. 400 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలి అని ఈటల పేర్కొన్నారు.

# తమిళనాట కాలుమోపే లక్ష్యం

- నాలుగైదు ఎంపి సీట్లపై బిజెపి గురి
- పావులు కదుపుతున్న కాషాయదళం

**చెన్నై, నేటిధాత్రి:**

తమిళనాడులో కాలుమోపేందుకు బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది. ఈసారి కనీసం ఓ నాలుగైదు సీట్లు గెల్చుకోవాలని చూస్తోంది. 400కుపైగా లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న కషాయ దళానికి దక్షిణాది రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా తమిళనాట అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కోసం బీజేపీ అధినాయకత్వం సరికొత్త వ్యూహం రచిస్తున్నది. తమిళనాడులో పోటీకి గవర్నర్ తమిళసై రాజీనామా చేసి మరోమారు రంగంలోకి దిగారు. గతంలో తమిళసై ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా పనిచేశారు. ఎక్కడ ఎలా వ్యూహం పన్నాలో ఆమెకు బాగా తెలుసు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. 400 ప్లస్ సీట్లను ఎన్డీయే టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకోసం దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఈ క్రమంలోనే లక్ష్యం దిశగా..సీట్ల కేటాయింపుల విషయంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తమిళనాడులో ఇప్పటికే దినకరన్, మాజీ సీఎం పన్నీర్ సెల్వంతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. అయితే తాజాగా ఎన్డీయే కూటమిలో చేరిన పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) కు 10 సీట్లను కేటాయించి ఆసక్తికర చర్చకు దారి తీసింది. పీఎంకే నిర్ణయంతో తమిళనాడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరైన పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ పొత్తు, సీట్లపై చర్చలు బీజేపీతో కాకుండా ఏఐఏడీఎంకేతో జరపాలని అనుకున్నారు. చర్చలు జరిపేందుకు ఏఐఏడీఎంకే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి వద్దకు ఓ దూతను పంపారు. అదే సమయంలో చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలోని తైలాపురంలో సమావేశమైన పీఎంకే అత్యున్నత స్థాయి కమిటీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. అన్నాడీఎంకేని కాదని బీజేపీతో పొత్తు పెట్టుకోవాలనే నిర్ణయాన్ని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ప్రతిపాదించారు. ఆ పార్టీ ఏఐఏడీఎంకేతో తెగతెంపులు చేసుకుని బీజేపీతో పొత్తుతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. పొత్తుపై పీఎంకే ప్రధాన కార్యదర్శి వడివేల్ రావణన్ మాట్లాడుతూ.. 'బీజేపీతో పొత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటామని పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ అత్యున్నత స్థాయి కమిటీ సమావేశంలో ప్రకటించినట్లు తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో చేరాలనే నిర్ణయాన్ని రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి సంయుక్తంగా తీసుకున్నారని' చెప్పారు. పీఎంకేలో బీజేపీతో పొత్తు పెట్టుకోవడంపై ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవని పార్టీ నేతలు వెల్లడించారు. అధికారిక ఎన్నికల ఒప్పందంపై సంతకం చేసేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై తైలాపురం వెళ్లనున్నారు. బీజేపీ కూటమిలో చేరాలని పీఎంకే తీసుకున్న నిర్ణయం, అధికార పార్టీ డీఎంకే, ప్రతిపక్ష పార్టీ ఏఐఏడీఎంకేలకు ధీటుగా బీజేపీ ఎదిగేందుకు.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం చేస్తున్నాయి. గతంలో బీజేపీ ఎన్డీయే కూటమిలో అన్నాడీఎంకే భాగస్వామిగా ఉండేది. అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్నాడీఎంకే నేతల అవినీతిపై ఆరోపణలు చేశారు. దాంతోపాటు దివంగత ముఖ్యమంత్రి జయలలితను విమర్శించడంతో ఇరు పార్టీల మధ్య విభేదాలు పెరిగాయి. ఈ క్రమంలోనే ఎన్డీయే కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు అన్నాడీఎంకే ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 15మంది మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని బీజేపీలో చేర్చుకుంది.

తాజాగా, లోక్‌సభ ఎన్నికల్లో వన్నియార్ సామాజిక వర్గంలో దాదాపు 6 శాతం ఓటు బ్యాంకు ఉన్న పీఎంకేతో జతకట్టింది. ఉత్తర తమిళనాడులో ఓటు షేర్ పెంచుకోవాలని భావిస్తున్న బీజేపీకి పీఎంకేతో పొత్తు మరింత లబ్ది చేకూర్చుతుంది. దక్షిణ తమిళనాడు అంతటా ఆధిపత్య వర్గాలను ఆకర్షించడంలో అన్నాడీఎంకే నాయకులు ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌ల మద్దతు కూడగట్టుకుంది. లోక్‌సభ ఎన్నికలే కాదు తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేసేలా మోదీ వరుస పర్యటనలు చేయడంతో పాటు, భారీగా నిధులు కేటాయించేందుకు కేంద్రం సిద్ధమైంది.

# ఎస్‌బీఐ దోబూచులాట ఎవరి కోసం ?

**నేటిధాత్రి, డెస్క్ :**

గతంలో ఎన్నికల నిధుల సేకరణ అంతా గోప్యంగా జరిగేది. ఎవరు ఎంత ఎవరికి ఇస్తున్నారో తెలిసేది కాదు. ఇందులో వచ్చే సొమ్ము కొంత వ్యక్తుల జేబుల్లోకి వెళ్లేది. ఎన్నికల బాండ్లు వచ్చాక ఎవరు ఎవరెవరికి ఇస్తున్నారో తెలిసింది. ఇది బహిరంగ రహస్యం. దీంట్లో దాచాల్సిన అవసరం లేదు. ప్రతిదీ ప్రజలకు తెలియాల్సిందే. అలాంటప్పుడు ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాచాల్సింది కూడా ఏమీలేదు. బాండ్ల వివరాలను పదేపదే సుప్రీం ఆదేశించినా దాచిపెట్టడం ఎవరికోసం, ఎందుకోసం అన్నది తెలియాలి. ఇందులో అన్ని పార్టీల వారికి బాండ్లు ముట్టాయి. ఎవరు ఎంతెంత ఏ కంపెనీల నుంచి పొందారో కూడా తెలిసింది. అలాంటప్పుడు సుప్రీం ధర్మాసనం అడిగిన వివరాలను ఇంకా దాచిపెట్టాల్సిన అసవరం ఎస్‌బిఐకి లేదు. ఎందుకంటే సుప్రీం అడిగిన తరవాత అన్నీ ఇవ్వాల్సిందే. మళ్లీ మళ్లీ చీవాట్లు పెట్టించుకునే దాకా వ్యవహారం తేరాదు. ఇలా చేయడం వల్ల బ్యాంక్‌పై నమ్మకం పోతుంది. ఇంత గోప్యత పాటించే బ్యాంక్ వ్యవహారాలపై సామాన్యులకు నమ్మకం సన్నగిల్లుతుంది. ఏదయినా ఓపెన్ గా ఉండడం అవసరం. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన తరవాత కూడా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరువల్ల ఇంతకాలం ఉన్న విశ్వసనీయత చెడిపోయే ప్రమాదం ఉంది.దేశీయ బ్యాంకింగ్ రంగంలో అగ్రస్థానంలో ఉంటూ ప్రపంచ జాబితాల్లోనూ చోటు సాధించిన ఈ బ్యాంకు ఎన్నికల బాండ్ల విషయంలో ఇలా వరుసపెట్టి సర్వోన్నత న్యాయస్థానంతో చివాట్లు తినడం సరికాదు. నిజాయితీ, పారదర్శకతలకు పెద్దపీట వేయాల్సిన ఈ సంస్థ, తనకు తానుగానే తప్పటడుగులు వేస్తున్నదో, పాలకుల ఒత్తిడికి లొంగిపోతున్నదో తెలియాల్సి ఉంది. ఒకవేళ పాలకులు అడ్డుపడితే కూడా నిర్భయంగా చెప్పుకోవాలి. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారంగా చూడాలి. తాజాగా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరుతో ఆ బ్యాంకుతో దశాబ్దాల అనుబంధం ఉన్న సామాన్యులకు మాత్రం ఎంతో అవమానంగా ఉంది. ఏ దాత ఏ పార్టీకి ఎంత ఇచ్చారన్న కీలక సమాచారాన్ని తెలియచెప్పే యూనిక్ బాండ్ కోడ్స్ సహా తన వద్ద ఉన్న సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి అందచేయాల్సిందేనంటూ బ్యాంకును పదేపదే సుప్రీంకోర్టు ఆదేశించినా...అసంపూర్తి సమాచారంతో సుప్రీం ధర్మాసనం ఆగ్రహానికి గురయ్యింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు గౌరవప్రదమైన భాషనే ఉపయోగించినప్పటికీ, బ్యాంకు కొంత సమాచారాన్ని దాస్తున్నదనీ, తాను ఎంపిక చేసినదానిని మాత్రమే అందిస్తున్న దని, కీలకమైన లింకులను దాచిపెడుతున్నదని సుప్రీం వ్యాఖ్యలను బట్టి తెలుసుకోవచ్చు. ఎన్నికల సంఘానికి అంతా ఇచ్చేశానని, వీసమెత్తు సమాచారాన్ని కూడా దాచలేదని మార్చి 21వ తేదీ సాయంత్రం ఐదుగంటలలోపు బ్యాంకు ఛైర్మన్ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసుకోవాల్సి ఉంది. కోర్టు ఏది అడిగితే అది అందించడానికి బ్యాంకు సంసిద్ధంగా ఉందని దాని తరఫు న్యాయవాది హరీష్ సాల్వే అంటున్నారు కానీ, ఫిబ్రవరి 15 ఆదేశాలను అమలు చేయాలన్న ఉద్దేశం బ్యాంకుకు ఏ మాత్రం ఇష్టంలేదని ఆదిలోనే తేలిపోయింది.గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి వివరాలు ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలని కోర్టు ఆదేశిస్తే, ఈ తీర్పు వెలువడిన మూడువారాలకు మళ్ళీ కోర్టుముందుకు వచ్చి, జూన్ 30వరకూ గడువు పెంచాలని ఎస్‌బీఐ విన్నవించుకోవడంలో అర్థం లేదని తేలింది. వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంక్‌కు లేదు. విదేశీలు అడిగితే తప్ప వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంకుఉకు లేదు. కానీ దేశ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశించినా దోబూచులాడడం అన్నది సరికాదు. సార్వత్రిక ఎన్నికల్లోగా బాండ్ల రహస్యాన్ని బట్టబయలు చేయాలని, సమస్త వివరాలను ప్రజల ముందు ఉంచాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎన్నికలు ముగిసేవరకూ ఆ రహస్యాన్ని దాచాలని బ్యాంకు చూసింది. దీనిపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు గడువు ఏ మాత్రం పొడిగించకుండా బ్యాంకును గట్టిగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించాల్సిందేనని కొంత గట్టిగానే ఆదేశించింది. సుప్రీం ఆగ్రహంతో విధిలేక అది ఎన్నికల సంఘానికి సమాచారాన్ని అందించాల్సి వచ్చినప్పటికీ, కీలకమైన లింకులు లేకుండా చేసి, సర్వోన్నత న్యాయస్థానం తీర్పువెనుక స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ఎన్నికల సంఘం విడుదల చేసిన సమాచారం దేనికదిగా ఉంటూ ఏ పార్టీకి ఏ దాత ఎంత ఇచ్చాడన్న వివరాలను జతచేయగలిగే అవకాశం లేకుండా జాగ్రత్తపడ్డ తీరు అనుమానాలు రేకెత్తిస్తోంది. కంపెనీలకు, పార్టీలకు మధ్య బాండ్లతో ఏర్పడిన బంధం అనండి లేదా క్విడ్ ప్రోకో అనండి..అది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఏ కంపెనీకి అధికార పార్టీవారు ఫేవర్ చేస్తున్నారో కూడా తేలిపోతుంది. సుప్రీంకోర్టు ఈ ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దుచేయడానికి ప్రధాన కారణం ప్రతీదశలోనూ ఉన్న గోప్యతే. రాజకీయ పార్టీలకు గుప్తనిధులను సమకూర్చిపెట్టే ఈ విధానానికి కర్తగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టు ఏమిచెప్పినా, ఎంత మొత్తుకున్నా వివరాలు బట్టబయలు కకూడదని అనుకుంటోంది. వివిధ పారిశ్రామిక వేత్తల సంఘాలు సంస్థలు కూడా ఏవో కేసులు వేస్తూ, ప్రత్యేక అభ్యర్థనలు చేస్తూ కోర్టును ఇబ్బంది పెడుతున్నాయి. చివరకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడా బరిలోకి దిగారు. ఎన్నికల బాండ్లమీద కోర్టుకు ఎక్కి విజయం సాధించినవారు, ఆ వివరాలను వక్రీకరిస్తున్నారని, బాండ్ల లెక్కలను తారుమారు చేస్తున్నారని సోమవారం తుషార్ మెహతా కోర్టుకు ఫిర్యాదుచేశారు. కోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని ఒక ఎజెండా ప్రకారం ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురిచేస్తున్నారనీ, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన వాదన. ఎన్నికలబాండ్ల విధానాన్ని న్యాయస్థానం కొట్టివేయడం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారపక్షానికి ఇబ్బంది కలిగించే విషయమే. అయితే సుప్రీం ఆదేశాలను తూచ తప్పకుండా అమలుచేయకుండా దాచిపెట్టే క్రమంలో ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరే ప్రభుత్వాన్ని అప్రదిష్టపాల్జేస్తున్నది. అనుమానాలకు తావిచ్చేలా చేస్తోంది.

# హైదరాబాద్‌లో ఇల్లు కొంటున్నారా ఎపిసోడ్ - 3




# బంజారా హిల్స్ రోడ్ నెం.14? ఏం జరిగింది!?













**హైదరాబాద్, నేటిధాత్రి:**

అది బంజారాహిల్స్ రోడ్డు నెం.14. అక్కడ ఒకప్పుడు రాళ్లు రప్పలే వుండేవి. కాని ఇప్పుడు సంపన్నులు మాత్రమే నివసించే ప్రాంతం. అది చెన్నారెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి అయిన కాలం. అప్పటి మద్రాసులో దక్షిణాదికి చెందిన ఉమ్మడి సినీ అవార్డుల పురస్కారాలు జరుగుతున్నాయి. ఆ సమయంలో అప్పటి సినీ పెద్దలంతా ఆ కార్యక్రమానికి రావాలని చెన్నారెడ్డిని కోరడం జరిగింది. దాంతో ఆయన ఆ కార్యక్రమానికి వెళ్లారు. ఆ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలివస్తే, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎంత కావాలంటే అంత స్థలాలిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. సినీ కార్మికులకు అవసరమైన భూమిని కూడా అందిస్తామనన్నారు. మొత్తంగా తెలుగు సినీ పరిశ్రమ తరలివస్తే, ఎలాంటి ప్రతిపాదనలకైనా సిద్ధమని ప్రకటించారు. దాంతో సినిమా నిర్మాణం కోసం హైదరాబాద్, తెలుగు ఇతర ప్రాంతాలకు రావడం మళ్లీ చెన్నై వెళ్లిపోవడం చేస్తుండేవారు. దాంతో నిర్మాతలకు పెద్ద ఎత్తున ఖర్చు అయ్యేది. నటులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. దాంతో హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మాణం చేసుకోవడానికి స్థలాలు కావాలని కోరారు. అందుకు వెంటనే అంగీకరించిన చెన్నారెడ్డి స్థలాల ప్రతిపాదనలు పంపమన్నారు. దాంతో రామానాయుడు, అన్నపూర్ణ, పద్మాలయా, సారథీ ఇలా పెద్దపెద్ద స్టూడియోల నిర్మాణం జరిగింది. అదే సమయంలో భాగ్యనగర్ అనే స్టూడియో కోసం కూడా అప్పటి ప్రభుత్వం స్థలం కేటాయించింది. అదే రోడ్డు నెంబర్.14. అక్కడ కొంత కాలం స్టూడియో నడిచింది. సినిమాల నిర్మాణం కూడా జరిగింది. కాని పూర్తి స్థాయిలో జరగలేదు. కాలం గిర్రున తిరిగింది. అభయారణ్యం లాంటి బంజారాహిల్స్ జనారణ్యమైంది. దాంతో స్థలాలకు విపరీతమైన గిరాకీ పెరిగింది. హైదరాబాద్‌లో రామోజీ ఫిల్మ్ సిటీ రావడంతో, ఇతర స్టూడియోలలో కూడా సినిమాల షూటింగ్ అంతంతమాత్రమే సాగడం మొదలైంది. దాంతో అన్నపూర్ణ లాంటి స్టూడియోలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. నిజానికి స్టూడియో నిర్మాణానికి ఇచ్చిన స్థలాన్ని కేవలం షూటింగ్‌ల కోసం మాత్రమే వినియోగించాలి. ఆ స్థలాలను అమ్మడం, ఇతర కట్టడాలు నిర్మాణం చేయడం నిశిద్ధం. కాని అన్నపూర్ణలో కట్టడాలు వెలుస్తుండడాన్ని చూసిన భాగ్యనగర్ స్టూడియో చెందిన వాళ్లు, ఆ స్థలాన్ని రాఘవేంద్రా కన్స్‌స్ట్రక్షన్ కంపనీకి అమ్ముకున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఆ స్థలాలకు పెద్దగా డిమాండ్ లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత బంజారాహిల్స్‌లో అడుగు జాగ కూడా లేకుండాపోయింది. అలా నిర్మాణాలు పెరిగిపోయాయి. దాంతో అక్కడ స్టూడియో వుండేదని, ఆ స్థలం స్టూడియోదని స్థానికులకు కొందరికి తప్ప మరెవరకీ లేదు. ఇదే రాఘవేంద్ర కంపనీకి వరమైంది. అప్పటి సిటీ ఛీఫ్ ప్లానర్ అండదండలు తోడయ్యాయి. ఆ సమయంలో వున్న తహసిల్దార్‌లు కూడా పూర్తిగా సహకరించారు. భాగ్యనగర్ స్టూడియో అధినేతలు దానిని అమ్మేసుకున్నారు. నిజానికి ఆ స్థలంలో ఎలాంటి కాంక్రీట్ నిర్మాణాలు జరగకూడదు. ఎలాంటి అక్రమ నిర్మాణం జరిగినా ప్రభుత్వం ఆ స్థలం స్వాదీనం చేసుకోవాలి. కాని తెలంగాణ వచ్చిన తర్వాత జిహెచ్ఎంసిలో సిటీ ఛీఫ్ ప్లానర్ పూర్తిగా సహకరించాడు. రాఘవేంద్ర కంపనీకి అన్ని రకాల అనుమతులు అందించాడు. పనిలో పనిగా ఆ స్టూడియో పక్కన వెనుకవైపు సుమారు 1000 గజాల ప్రభుత్వ స్థలం వుంది. దానిని కూడా రాఘవేంద్ర నిర్మాణ కంపనీ కమ్మేసింది. అంటే కబ్జా చేసింది. అప్పటి ఎమ్మార్వో పూర్తిగా సహకరించాడు. మొత్తంగా అధికారులందరినీ గుప్పిట్లో పెట్టుకొని రాఘవేంద్ర కంపనీ అక్కడ అక్రమంగా అప్పార్టుమెంటు కట్టేసింది. భాగ్యనగర్ స్టూడియో వెనక స్థలం 1000 గజాలు స్వాహా చేయడమే కాకుండా, ముందు వుండాల్సిన నాలా కూడా కమ్మేశారు. ఆ స్థలం ముందు సుమారు 20 ఫీట్ల నాలా వుండాలి. గతంలో వుండేది. దాన్ని 5 ఫీట్లకు కుదించారు. ఆ పని అప్పుడు జిహెచ్ఎంసి వాళ్లతోనే పని కానిచ్చారు. తమ చేతికి మట్టి అంటకుండా తెలివి ప్రదర్శించారు. నిజానికి అక్కడ 20 ఫీట్ల నాలా వుండాలి.

ఈ విషయాలపై కొంత మంది స్థానికులు సంబందిత అధికారులకు కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ఆర్టీఐకి ధరఖాస్తు చేసుకున్నారు. కాని ఎవరూ ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. మాకు సంబంధం లేదన్న మాటను కూడా చెప్పడానికి వెనకాడలేదు. అంతే కాదు సంబంధిత తహసిల్ధార్ మీకు అవసరమైన ఫైలు ఎక్కడుందో వెతుక్కొండంటూ తిక్క సమాధానం చెప్పడానికి వెనుకాడలేదు. ఫైళ్లకు సంబంధించిన వివరాలు తెలిసిన అధికారులు, పిర్యాధు దారునికి అందించకుండా, ఆ గదిలో ఎక్కడుందో వెత్తుక్కోపో..అంటూ భయపెట్టడం జరిగింది. అలా ఏ అధికారి స్థానికులకు సహకరించలేదు. అంటే స్టూడియోలలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొదన్న నిబంధనలు ఉల్లంఘించారు. ఆ స్థలాన్ని ఎవరూ అమ్ముకోవద్దు. కొనుగోలు చేసుకోవద్దు. అయినా అమ్ముకున్నారు. కొనుక్కున్నారు. అక్కడ అప్పార్టుమెంటు నిర్మాణం చేశారు. నిబంధనలకు తూట్లు పొడిచారు. పైగా ఆ వెనకాల వున్న 1000 గజాల స్థలాన్ని కూడా స్వాహా చేశారు. అయినా ఏ ఒక్కరూ స్పందించలేదు సరికాదా..సహకరించారు. నేటిధాత్రి వెలుగులోకి తెచ్చినా అధికారులకు చీమ కుట్టినట్లైనా కావడం లేదు. ఈ విషయంపై ఏ అధికారిని నేటిధాత్రి సంప్రదించినా ఇప్పుడు నేను అక్కడ పనిచేయడం లేదని గతంలో పనిచేసిన వాళ్లంటున్నారు. అప్పుడు ఏం జరిగిందో మాకెలా తెలుస్తుందని ఇప్పుడు పనిచేస్తున్నవాళ్లు అంటున్నారు. కాని ఆ పొరపాటు ఎవరు చేశారో తెలుసు? ఎలా చేశారో తెలుసు. ఎందుకు చేశారో తెలుసు. కాని ఎవరూ స్పందించరు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని, ఎలాంటి నిర్మాణాలు చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాని అధికారులు ఆచరించడం లేదు. పట్టించుకోవడం లేదు.

ప్రజలనుంచి వున్న విజ్ఞాపనలను కూడా అధికారులు లెక్క చేయడంలేదు. ప్రభుత్వ ఆదేశాలను అధికారులే బేఖాతరు చేశారు. ఎలాంటి అక్రమ నిర్మాణాలని తేలినా వెంటనే వాటిని తొలగించడం ఖాయమంటూ ప్రభుత్వం చెబుతుంటే, అధికారులకు చలనం లేకుండాపోతోంది. కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రైవేటు వ్యక్తులు ఎవరికి వారు పలహారం పంచుకున్నట్లు పంచుకున్నారు. అమ్మకానికి పెట్టి అమ్ముకుంటున్నారు. అప్పార్టుమెంట్లు చేసి, కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. సామాన్యులను బలి చేస్తున్నారు. ఇప్పటికైనా భాగ్యనగర్ స్టూడియో స్థలంలో జరిగిన నిర్మాణాల అమ్మకం ఆపాలి. కొన్నవారికి అసలు విషయం తెలియజేయాలి. మిగిలిన వాటి అమ్మకాలను నిలిపివేయాలి. ప్రభుత్వం ఆ స్థలాన్ని ముందుగా స్వాధీనం చేసుకోవాలి. లేకుంటే స్థలం కనిపిస్తే చాలు...కబ్జా పెట్టేద్దాం.. బిల్డింగులు కట్టేద్దాం..కోట్ల ఖరీదుకు అమ్ముకుందాం..రియలెస్టేట్ వ్యాపారం అని చెప్పుకుందాం అనేవాళ్లు చాలా మంది పెరిగిపోయారు. అధికారులు అడిగింది ముట్టజెప్పుదాం...ప్రసన్నం చేసుకుందాం... అక్రమ పెట్టుబడికి పదింతలు లాభాలు పొందుదాం అనుకునేవారే రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రభుత్వ స్థలాలు కొట్టేయడం ఎంత సులువో తెలుసుకున్నారు. ఎందుకంటే హైదరాబాద్ పరిసరాల్లో ఏ స్థలమైనా ఏదో ఒక కిరికిరి వుంటుంది. ఆ లెక్కలేవో ప్రభుత్వ స్థలాలు నొక్కేసి చూసుకుంటే సరిపోతుందని అనుకునేవారు కూడా పెరిగిపోయారు. ఇలాంటి వారు నగరంలో చుట్టూ చేరిపోయారు. స్థలాలను కబ్జాలు పెడుతుంటారు. బిల్డర్ల అవరతామెత్తి, బ్యాంకు రుణాలు తెచ్చుకొని, రూపాయి పెట్టుబడి లేకుండా, అప్పార్టుమెంట్లు కడుతున్నారు. అమ్ముతున్నారు. చేతులు దులుపుకుంటున్నారు. కోట్లకు పడగలెత్తుతున్నారు. సమాజంలో పెద్దమనుషులుగా చెలామణి అవుతున్నారు. వాటిని సిఎం. రేవంత్ రెడ్డి అరికడతామన్నారు. చూద్దాం..ఇటు వైపు చూస్తారా..లేదా? అన్నది తేలాల్సివుంది.



మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను
వినడానికి,
చదవడానికి
క్యూఆర్‌ని
స్కాన్ చేయ్యండి

# కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ బాబా

♦ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ కండువా కప్పి
♦పార్టీలోకి ఆహ్వానించిన:ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**కూకట్పల్లి, నేటిధాత్రి:**
ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైద రాబా అద్ మున్సిపల్ కార్పోరేషన్, టీపీసీ సీలేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,జాయింట్ సెక్రటరీ తిరుప తి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు దినేష్ రాజ్,నాయకులు మనెపల్లి సాంబశి వరావు,పల్లపు సురేందర్,వివేకానం ద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, ప్రభాకర్, గోపాల్,నర్సిం హ రాజు,కిరణ్,జగదీశ్,గోపాల్ నాయక మహిళలు అస్మా,రి జ్వా న,షేనాసా, సమీరా, సలమ, ఆశబేగం, ఆసరా, తస్లీమ్, మీనా, సారా తది తరులు పాల్గొన్నా రు.

# చెరువులపై పూర్తి హక్కు ముదిరాజులదే



**భూపాలపల్లి జిల్లా, నేటిధాత్రి:**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన సభ రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న చెరువులపై పూర్తి హక్కు ముదిరాజులదే ఎవరైనా కాంట్రాక్టర్స్ చెరువులలో చేప పిల్లలు పోస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం ముదిరాజులు రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు గత కొన్ని సంవత్సరాలుగా నాతో కలిసి పని చేశారని ముదిరాజుల అభివృద్ధికి సరియైన ప్రణాళిక ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అమలు చేస్తామని వారి ఆర్థిక అభివృద్ధికి మత్స్య శాఖ పరంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం రాబోయే రోజుల్లో ముదిరాజుల లో ఉన్నటువంటి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి కోసం సి ఎస్ ఆర్ డి ఎఫ్ టి నిధుల ద్వారా ఇక్కడి ప్రజల కొరకై నిధులను వినియోగిస్తాం మత్స్యశాఖలో ఉన్న పథకాల ద్వారా ఆటోలు నాణ్యమైన చేప పిల్లలు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ముదిరాజుల జిల్లా అధ్యక్షుడు జోరుగా సాదయ్య ముదిరాజ్ జిల్లా కమిటీ సభ్యులు తోట గట్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు చిలుకల పాణి మత్స శాఖ చీఫ్ ప్రమోటర్ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ జడ్పిటిసి పులి తిరపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పాల రాజేందర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్ బుర్ర కొమురయ్య నాయకులు పాల్గొన్నారు

# మల్లు స్వరాజ్యం ఆశయాలు కొనసాగించాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
మల్లు స్వరాజ్యం వర్ధంతి సభను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అనంతరం మాట్లాడుతూ తెలంగాణలోని హైద్రాబాద్ సంస్థానంలో ఫ్యూడల్ వ్యవస్థ మీద,జాగీర్దార్ మీద,రజాకార్ల రాక్షసత్వం మీద,ఆ తర్వాత భారత సైన్యం మీద, తెలంగాణలోని అసంఖ్యాకమైన స్త్రీలు - పురుషులు చేసిన తిరుగుబాటు చారిత్రాత్మకం. అదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు లేవు,విద్యా,వైద్య అవకాశాలు శూన్యం,ప్రజలకు ప్రాణ రక్షణ లేదు, రైతుల మీద మోయలేని పన్నుల భారం,సౌకర్యాలు శూన్యం,మధ్య యుగాలనాటి ఫ్యూడల్ అణిచివేత విధానం, లేవీ ధాన్యం వసూళ్ళు సాంఘిక,ఆర్థిక దోపిడి,ఈ ఫ్యూడల్ రాచరిక రాజ్యంలో నైజాం.నవాబు పరిపాలనలో ఎన్ని దురాఘతాలు ఎన్నోన్నో దుర్మార్గాలు స్వేచ్ఛా వాయువు లేని చీకటి రాజ్యం,కుల అణిచివేత,వెట్టిచాకిరీ,బానిస యుగాల నాటి దుర్మార్గమైనటు వంటి దోపిడీ పాలన కొనసాగు తున్నటువంటి రోజులవి.చిరుప్రాయంలో బంధూకు చేతబట్టి భూస్వాములను నైజాం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత విప్లవ ధృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం. అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వెలిశెట్టి రాజయ్య ఎం శ్రీధర్ ఎండి రజాక్ మహేందర్ శేఖర్ ప్రీతి లక్ష్మి రజిని తదితరులు పాల్గొన్నారు

# కుడా చైర్మన్ ను కలిసిన 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి:**
వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల నూతనంగా కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ( కూడా) చైర్మన్ గా నియమితులు చేసింది.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని హైదరాబాద్ లోని తన కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎలగొండ ప్రవీణ్,వత్తిపాక తిరుపతి, కట్కూరి రవి,ఇంద మనోజ్, కందికొండ లక్కీలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**వీణవంక, ( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బండారి రాధా అనారోగ్యంతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతురాలు కుటుంబాన్ని పరాపరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్,నల్ల కొండాల్ రెడ్డి,మద్దుల ప్రశాంత్,గట్టయ్య,మోహన్ రెడ్డి,శ్రావణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
యూత్ కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ యార అజయ్ రెడ్డి దేశంలోని యువతకు 2 కోట్ల ఇస్తామని చెప్పి మోసం చేసిన బీజేపీ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని యూత్ కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు యార అజయ్ రెడ్డి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ బీజేపీని గెలిస్తే దేశంలోని యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని,ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ ఉద్యోగావకాశాలు లేకుండా యువతను మోసం చేసిన బీజేపీ పార్టీని ఓడించి నరేంద్ర మోడీకి యువత బుద్ధి చెప్పాలని,కాంగ్రెస్ తోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గ్రామంలో దొంగల హల్ చల్




**రామడుగు, నేటిధాత్రి:**
వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్న సరైన విచారణ లేకపోవడం వల్ల దొంగలను పట్టుకోలేకపోవటం, పోలీసులు దొంగలను పట్టుకుంటారన్న నమ్మకం లేకుండా పోతుందని ప్రజలు విశ్వయానికి గురవుతున్నారు. వివరాలలోకి వెళితే ఈనెల 9న అర్ధరాత్రి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ బస్టాండ్ చౌరస్తాలోని గౌరీ ఫోటో అండ్ వీడియో గ్రాఫ్, గడియారాల దుకాణంలో దొంగలు తాళాలు పగలగొట్టి పదివేల నగదుతో పాటు గడియారాలు కూడా దొంగిలించాడని షాపు యజమాని మధు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దీంతోపాటు పక్కనే ఉన్న మయూరి జనరల్ స్టోర్, ప్రజా క్లినిక్ లకు వేసిన తాళాలను పగలగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ విఫలం కావడంతో దొంగలు వెనుతిరిగి పోయారు. అంతే కాకుండా బార్బర్ షాపుతో పాటు మరిన్ని వాణిజ్య సముదాయాల తాళాలు పగలగొట్టి వస్తువులను దొంగిలించారని షాపు యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. తిరిగి మళ్లీ సరిగ్గా వారం రోజుల గడువులోనే ఆదివారం రాత్రి ఇంతకుముందు దొంగతనం జరిగిన దుకాణానికి ఆనుకుని ఉన్న సంతోషిమాత ఎలక్ట్రానిక్స్ దుకాణంలో పిఓపిని తొలగించి షాపులో ఉన్న కొంత నగదుతో పాటు ఎటిఎం తస్కరించి నగదు విత్ డ్రా చేయడానికి ప్రయత్నాలు జరిపినట్లు బాధితుడు పోలీసులకు తెలిపారు. సోమవారం పోలీసులకు దుకాణ యజమాని ఫిర్యాదుమేరకు ఎస్ఐ సురేందర్ పోలీసు సిబ్బందితో వచ్చి సోమవారం సాయంత్రం విచారణ చేపట్టారు. ఇదిలా వుండగా సోమవారం అర్ధరాత్రి దోంగలు గ్రామబస్టాండ్ సమీపంలోని ఇనుగుర్తి రఘు అనే వ్యక్తి ఇంట్లో ఉన్న యమహా బైకును దొంగిలించి ఎత్తుకు వెళ్లారు. ఈఘటనపై మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసులకు బైకు యజమాని ఫిర్యాదు చేశారు. గతవారం రోజుల వ్యవధిలోనే ఐదారు సంఘటనలు జరిగాయి. ఇంత జరిగిన పోలీసులు మాత్రం సమగ్ర విచారణ చేపట్టకుండా నామమాత్రంగా విచారణ చేస్తూ ఎందుకు దొంగలను పట్టుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇంతతంతు జరుగుతున్న గ్రామంలోని బస్టాండ్ చౌరస్తాలో ఉన్న నిఘానేత్రాలు పనిచేయకపోవడం చూస్తుంటే పరిసర గ్రామాల ప్రజలతో పాటు గ్రామ ప్రజలు పలురకాల ఉహాగానాలకు తెరలేపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సరైన విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని, నిఘానేత్రాలను సరిచేయాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# చేల్పూర్ గ్రామపంచాయతీలో చేతిపంపు మరమ్మత్తు ఎంపీడీవో ఎల్ భాస్కర్



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో గల చేల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో చేతిపంపు రిపేర్ లో ఉండగా రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు నీటి కొరత లేకుండా ఎంపీడీవో భాస్కర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, చేతి పంపు మెకానిక్ గడ్డం బిక్షపతి చేత మరమ్మత్తులు చేయించడం జరిగింది . చేతిపంపు బాగు చేయడంతో అక్కడ నివసించే ప్రజలకు నీటి ఇబ్బంది తొలగిపోతుందని హర్షం వ్యక్తం చేశారు.

# వికలాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

**వనపర్తి, నేటిదాత్రి:**
వికలాంగులకు అందులకు టిఎస్ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభు స్వామి వికలాంగులు చీర్ల శ్రీనివాసులు ఎల్ కుష్ కుమార్ భీమ ప్రభాకర్ శెట్టి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు వికలాంగులకు హైటెక్ డీలక్స్ ఎక్స్ప్రెస్ పల్లె వెలుగు బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయుటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో కోరారు

# కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్





**మంచిర్యాల, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దర్శించుకున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం కార్యకర్తలు మొక్కుకున్న కొండగట్టు మొక్కు ను తీర్చుకోవడానికి స్వామివారి సన్నిధికి వచ్చానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు.అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి 105 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ఆశీస్సులతో రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని ,ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉండి ప్రగతి భవన్ ఇనుప కంచేలు బద్దలు కొట్టి ప్రభుత్వం పై ప్రజలకు భరోసా కల్పించారని,స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ప్రభుత్వం విడుదల చేసిన 10 కోట్ల రూపాయలు ప్రజాభివృద్ధికి వినియోగిస్తామన్నామనీ, మిషన్ భగీరథ ఫెయిల్యూర్ వల్ల ఏర్పడిన తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దర్శనం అనంతరం తిరిగి వెళుతున్న క్రమంలో గుట్ట క్రింద కోతులకు ఆహారం అందజేసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అగ్గిపెట్టెలో పట్టే సూక్ష్మ రైతు పరికరాలు



**చందుర్తి, నేటిధాత్రి:**
వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామానికి చెందిన గాడ్లోజి చంద్రప్రకాష్ చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మట్టెల శిరీషను వివాహం చేసుకొని ప్రస్తుతం మల్యాల గ్రామంలోనే జీవనోపాధి నిమిత్తం విశ్వబ్రాహ్మణుల కుల వృత్తి అయిన కమ్మరి పని, వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రైతుకు ఉపయోగపడే అనేక పరికరాలు చేస్తూ తన ఆలోచనలతో అగ్గిపెట్టెలో పట్టే రైతులు ఉపయోగించే గొడ్డలి, కొడవలి, కొంక, కత్తి వంటి పరికరాలు సూక్ష్మంగా తయారుచేసి అగ్గిపెట్టెలో అమరే విధంగా సైజులో తయారుచేసి గ్రామస్తులను అబ్బుర పరిచారు తను చేసిన పరికరాలను చూసి గ్రామస్తులు అభినందించారు ఉపాధి నిమిత్తం ప్రభుత్వపరంగా ఆదుకోవాలని చంద్ర ప్రకాష్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# కూతురు పదవ తరగతి పరీక్షకు తండ్రి తపన

➢దివ్యాంగురాలైన కుమార్తెను పదో తరగతి పరీక్ష రాయించడానికి తండ్రి పడుతున్న తపన స్ఫూర్తిదాయకం



**గణపురం నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో గల పదవ తరగతి పరీక్ష కేంద్రానికి గణపురానికి చెందిన తరిగొప్పుల జితేందర్ తన కుమార్తె నైమిష దివ్యాంగురాలు కాగా తన కూతురు పదో తరగతి పరీక్షలకు బాగా రాసి మంచి మార్కులతో పాసై ఉన్నత చదువులు చదవాలనే తన తపనతో తన కూతురిని పరీక్ష కేంద్రం లోపలికి తన చేతులపై ఎత్తుకొని పరీక్షలు రాయించి తీసుకొస్తున్నాడు. నైమిశా బాగా చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తీసుకురావాలని నైమిష ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గురైన వరద బాధితుల కోసం తనకు వచ్చే పెన్షన్ డబ్బులు నుంచి 50 కిలోల బియ్యాన్ని సహాయం చేసిన గొప్ప మనసున్న నైమిష పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యం కోరుకుంటున్నారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
పదవతరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సరళిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్షా కేంద్రంలో వైద్య శిభిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 209 హాజరయ్యారని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైన తక్షణమే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసులకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. జవాబు పత్రాలు తరలింపుకు తహసీల్దార్, ఎంపిడిఓల క్లోస్డ్ వాహనంలో తరలించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3547 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహణ పర్యవేక్షణకు 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లు, 240 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అవును నేను డ్రగ్స్ తీసుకున్నా..

## టెస్లా నిర్వహణకు ఇది ఎంతగానో ఉపయోగపడింది : ఎలాన్ మస్క్



**డేస్క్, నేటిధాత్రి:** తరచూ డ్రగ్స్ తీసుకుంటున్నారంటూ తనపై వచ్చిన ఆరోపణలపై అమెరికన్ టైకూన్, టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ మరోసారి స్పందించారు. మాదకద్రవ్యాలను వినియోగించినట్లు తాజాగా అంగీకరించారు. డిప్రెషన్ వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్యుడి సూచనల మేరకు కెటమిన్ అనే డ్రగ్‌ను తీసుకున్నట్లు తెలిపారు. టెస్లా కంపెనీ నిర్వహణలో డ్రగ్స్ వినియోగం తనకు ఉపయోగపడిందని ఆయన వెల్లడించారు గతంలో ఓ సారి మానసిక కంగుబాటుకు గురైనట్లు మస్క్ చెప్పారు. ఆ సమయంలో దాన్నుంచి బయటపడేందుకు కెటమిన్ తనకు చాలా ఉపయోగపడిందన్నారు. వైద్యుడి సూచన మేరకు వారానికి ఒకసారి చిన్న మొత్తంలో దాన్ని తీసుకునేవాడినని వెల్లడించారు.

'రోజుకు 16 గంటలు పనిచేస్తుంటాను. దాంతో నాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. నేను ఎక్కువ కాలం మానసిక కుంగుబాటులో ఉంటే టెస్లా పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. దాన్ని అధిగమించేందుకు కెటమిన్ తీసుకున్నా' అని వెల్లడించారు. ఒకవేళ ఎవరైనా కెటమిన్‌ను ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఏ పనీ సక్రమంగా పూర్తి చేయలేరని మస్క్ తెలిపారు. కాగా, తాను డ్రగ్స్ తీసుకున్నట్లు మస్క్ అంగీకరించడం ఇది రెండోసారి. గతంలో కూడా ఆయన ఈ అంశంపై మాట్లాడారు. రోగన్‌తో కలిసి గతంలో ఓసారి డ్రగ్స్ సేవించిన విషయం నిజమేనని అప్పట్లోనే చెప్పారు. ఆ తర్వాత తాను డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టం చేశారు. నాసా అభ్యర్థనతో టెస్లా ఆఫీసును డ్రగ్స్ రహితంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆ అభ్యర్థన మేరకు గత మూడేళ్లుగా తాను వైద్య పరీక్షలు కూడా చేయించుకుంటున్నట్లు తెలిపారు. అయితే, ఈ మూడేళ్లలో తన శరీరంలో డ్రగ్స్ కానీ, మద్యానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లూ గుర్తించలేదని మస్క్ వివరించారు. మస్క్ తరచూ నిషేధిత డ్రగ్స్ తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో మస్క్ పాల్గొంటూ.. అక్కడ డ్రగ్స్‌ను తీసుకుంటున్నారని అమెరికాకు చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. దీని వల్ల మస్క్ ఆరోగ్యంతోపాటు ఆయన వ్యాపార సామ్రాజ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడుతున్నదని ఆ సంస్థల డైరెక్టర్ల బోర్డు సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పత్రిక వెల్లడించింది.

## పోలంపల్లి పంచాయతీ పరిధిలోని భూ సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన సీపీఐ ఎంఎల్ నాయకులు

**కారేపల్లి నేటిధాత్రి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉ సిరికాయల పల్లి రెవెన్యూ గ్రామం పోలంపల్లి పంచాయతీ పరిధిలో భూ సమస్యల పరిష్కారం కొరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కి జాయింట్ కలెక్టర్ జిల్లా కార్యాలయం లోవినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు కొల్లేటి నాగేశ్వరావు. ఝాన్సీ గుగులోతు తేజ నాయక్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల నాయకులు తాటి పాపారావు. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు


**డేస్క్, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీలోకి పలు డివిజన్ల నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తాళ్లపల్లి చిన్నా. ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశాల్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడు



కుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేలుపుల జాన్ వెస్లీ, తాళ్లపల్లి చిన్న,గిరబోయిన శ్యామ్, పులిశేరు అరుణ్ కుమార్, మున్నా,పసునూరి మనోహర్, తదితరులు చేరారు.

## లండన్ వెళ్లే విమానంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**డేస్క్, నేటిధాత్రి:** తైవాన్‌కు చెందిన ఇవా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. విమానం గాల్లో ఉండగా ఓ ప్రయాణికుడు బాత్‌రూమ్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించాడు దీంతో ఆ విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. మీడియా కథనాల ప్రకారం.. ఇవా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బీఆర్ 67 ఫ్లైట్ గత శుక్రవారం బ్యాంకాక్ నుంచి లండన్ బయల్దేరింది. అయితే విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు బాత్‌రూమ్‌కి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. గుర్తించిన సిబ్బంది రెస్ట్ రూమ్ వద్దకు వెళ్లి చూడగా.. ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడే స్థితిలో కనిపించాడు. దీంతో వెంటనే ఆ వ్యక్తిని బయటకు తీసుకొచ్చారు. అతడి మానసిక పరిస్థితిని గుర్తించి లండన్ వెళ్లాల్సిన విమానాన్ని దారి మళ్లించి హిత్రూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేసినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 7:30 గంటల సమయంలో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్ అయినట్లు తెలిపింది. ఫ్లైట్ ల్యాండింగ్ కంటే ముందే వైద్య సిబ్బంది అక్కడ సిద్ధంగా ఉన్నారని, ప్రయాణికుడిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొంది. కాగా ప్రయాణికుడికి సంబంధించిన వివరాలు, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు మాత్రం ఎయిర్‌లైన్స్ వెల్లడించలేదు.



## మళ్ళీ దర్శనం ఇచ్చిన ఇసుక కుప్పలు

- అక్రమంగా తరలిస్తున్న ఇసుక దందా వ్యాపారులు.
- పట్టి పట్టనట్లుగా అధికారులు

**మాలహర్ రావు, నేటిధాత్రి:** మండలంలోని ఇప్పలపల్లి, కేశరాంపల్లి పరిధిలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చాటు మార్గంలో దొంగతనంగా కుప్పలు కుప్పలుగా పోసి తరలిస్తున్నటువంటి ఇసుక వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యావహరిస్తున్నారు. మెన్ననేమో తాడిచేర్ల మనేరు పరివహా ప్రాంతంలో ఈ మధ్య కాలంలో ఆకంగా రోడ్లపైనే ధైర్ణంగా దందా సాగిస్తున్నారు. ఇకనైనా వెంటనే స్పందించి ఈ చీకటి వ్యాపరులను అరికట్టాలని ఇలాంటి వ్యాక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొనివలని స్థానికులు అంటున్నారు.



## గజగజ వణుకుతున్న కాలనీవాసులు

- దోమల వలన రాత్రంతా జాగారాలే...



**నయీమ్ నగర్ హనుమకొండ, నేటిధాత్రి:** సాయంత్రం 6 గంటలయిందంటే గజ గజ వణుకుతూ రాత్రంతా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది హనుమకొండ నడిబొడ్డున ఉన్న నయీమ్ నగర్, రాజాజీనగర్, రామ్ నగర్ సమ్మె నగర్ కాలనీ ప్రజలు. ఇటీవల కాలంలో 60 ఫీట్ల రోడ్డు భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసుకుంటూ వచ్చి రాజాజీ నగర్ చివరిలో వదిలేశారు. అక్కడ నుంచి నీరు క్లియర్ గా వెళ్ళిపోకపోవడం వలన నీరు ఎక్కువగా నిలకడగా ఉండడం వలన గుర్రపు డెక్క ఆకు మొలిసి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న సమస్య మాత్రం పరిష్కారం కాలేదని కాలనీవాసులు అంటున్నారు. దోమల మందు పిచికారి చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దోమ తెరలు, దోమల బ్యాట్స్ అగరవత్తులు, వాడినా దోమల నుండి రక్షణ కరువైందని ఆందోళనకు గురవుతున్నారు. దోమలు కుట్టడం వలన అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి పాలవుతున్నారని కాలనీవాసులు అంటున్నారు. ఈ ప్రాంత కార్పోరేటర్లు కానీ ఎమ్మెల్యే గాని దీన్ని శుభ్రం చేయాలి అన్న ఆలోచన లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతూ సమస్యను కార్పొరేటర్లకు మరియు ఎమ్మెల్యేకు పదేపదే విన్నవించుకుంటున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి సమస్య రాలేదని ఇప్పుడు వచ్చిన ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కాలనీకి సంబంధించిన తోట పాపన్న, జనార్దన్ రెడ్డి, సురేందర్ రెడ్డి రణధీర్ రెడ్డి, తండు నాగయ్య, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రవీందర్ అధికారులను కోరారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మత్స్యాకారులు లక్షాధికారులు కావాలి




**నర్సంపేట, నేటిధాత్రి:** మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నట్లు ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని గిర్నిబావి కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సీబీబీఓ, పీఎంఎమ్మెస్ వై %ఢ% ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక మత్స్య సహకర సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార కార్మిక సంఘాలను బలోపేతం చేయాలన్నారు. వీటి ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చని తెలిపారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ, చేపల ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు ఎరువుల, చేపల నిల్వలకు ప్రత్యేక శీతీకరణ కేంద్రాలు వంటి సదుపాయాలు కల్పించబడతాయని వివరించారు. సంఘాల్లో ప్రతీ మత్స్యకారుడు లాభాలు అర్జించి, ఆ కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మత్స్యకార సంఘాల ప్రాజెక్ట్ ఇంచార్జ్ పి. వినోద్ కుమార్ పెరుక, 10 గ్రామాల మత్స్యకార (ముదిరాజ్) సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పడకేసిన జిల్లా, మండల టాస్క్‌ఫోర్స్ కమిటీలు

- పంచాయతీ రాజ్ చట్టం 2018, జీవో నం.67లకు పంగనామాలు
- నాలా కన్వర్షన్ చట్టం-2020కు తిలోదకాలు
- ఆదాయం రియల్ మాఫియాకు, అభివృద్ధి భారం స్థానిక సంస్థలకు

**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉండటం, కరీంనగర్ పట్టణం క్రమక్రమంగా విస్తరిస్తుండటంతో పాటు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి మండలంలోని పలు గ్రామాలు చేరడంతో, మరికొన్ని కారణాల వలన రియల్ ఎస్టేట్ వ్యాపారం మారుమూల గ్రామాల్లోకి విస్తరించింది. ఒకప్పుడు పట్టణ పరిసర ప్రాంతాలకే పరిమితమైన వ్యాపారం సుమారు ఐదు ఏళ్లపైగా పల్లె ప్రాంతాలకు విస్తరించడం, ప్రజలు సైతం తమకున్న ఆర్థిక వనరులతో నివాస స్థలాల మీద పెట్టుబడి పెట్టినట్లయితే సురక్షితమైన పెట్టుబడికి తగిన రాబడిగా భావించడం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కలిసివచ్చింది. గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చౌకగా భూములు కొని దాన్ని ప్లాట్లుగా విభజించి ఎటువంటి లేఅవుట్ పర్మిషన్లు తీసుకోకుండా అమాయక ప్రజలను నమ్మించి అమ్మకాలు సాగిస్తూ లాభాలు గడిస్తుంటే పర్మిషన్లు లేని లేఅవుట్లలో స్థలాలు కొన్నటువంటి అమాయక ప్రజలు ఆస్థలాలలో ఇళ్లు నిర్మించుకోవాలంటే ఇంటి నిర్మాణ పర్మిషన్లు పొందడం చాలా ఇబ్బందిగా తయారైందన్న ఆవేదన ప్రజలలో నెలకొన్నది. పర్మిషన్లు తీసుకోకుండా లేఅవుట్లు వేసిన బడాబాబులు, రియల్టర్ల మీద ప్రభుత్వం ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, అసలు విషయం తెలియక అనధికారిక లేఅవుట్లలో స్థలాలు కొన్న అమాయక ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని మండలంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో పనిచేసిన పంచాయితీల కార్యదర్శులు, అధికారులు, పాలకవర్గాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు గానీ, ప్రస్తుతం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతగానీ పంచాయితీరాజ్ చట్టాన్ని, జీవోలను పక్కాగా అమలు చేసి ఉంటే అనధికారిక లేఅవుట్లు గ్రామాలలో ఏర్పాటు కాకుండా ఉండడంతో పాటు అమాయక ప్రజలపై భారం పడేది కాదని, గ్రామ పంచాయతీలు తమ ఆదాయాన్ని కోల్పోయేవి కాదనేది మండలంలోని ప్రజలలో మరోక బలమైన వాదన వినిపిస్తోంది. అయితే గత ప్రభుత్వం 2020లో అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్ల యజమానులు తమప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని 30అగష్టు2020న జీవో నెం.135(ఎల్ఆర్ఎస్)ని విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానిస్తే అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన ఆధారంగా చాలా మంది ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ కు వెయ్యి రూ.ల చొప్పున కట్టి దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తులు తీసుకున్న అప్పటి ప్రభుత్వం వచ్చిన దరఖాస్తుల మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారనేది బహిరంగ విదితమే. ఇదిలా ఉంటే ఇదే అదునుగా భావించిన కొంతమంది జిల్లా, మండల పంచాయతీ అధికారుల ప్రోత్బలంతో గ్రామస్థాయి పంచాయితీ అధికారులు, గ్రామాలలోని సర్పంచులతో కలిసి అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్ల యజమానులు ఇంటి నిర్మాణాలకు దరఖాస్తు చేసుకుంటే వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో భారీగా అవినీతికి పాల్పడ్డారనేది గ్రామాలలోని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకోవడం విదితమే. అనధికారిక లేఅవుట్లలో ఇంటి నిర్మాణ పర్మిషన్లు ఇచ్చే ముందు జీవో.నెం.67లోని పలు నిబంధనలలో పేర్కొన్న విధంగా జిల్లా అధికారుల అనుమతితోనే అట్టి ప్లాట్ రిజిస్ట్రేషన్లోని మార్కెట్ రేట్ ఆధారంగా ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం సెటిల్మెంట్ ఛార్జీలు, ప్రోడాటా ఛార్జీలు, లెవీఛార్జీలు వసూలు చేసిన తర్వాత మాత్రమే ఇంటి నిర్మాణ పర్మిషన్లు మంజూరు చేయాల్సి ఉంటుందని, జీవో.నెం.67, జీవో.నెం.135 నిబంధనలను ఎక్కడా అధికారులు అమలు చేయకుండా ఉండడంతో ఇబ్బడిముబ్బడిగా అనధికారిక లేఅవుట్లలో ఇంటి నిర్మాణ పర్మిషన్లు ఇస్తుంటే కనీసం చర్యలు తీసుకోలేదని, తద్వారా గ్రామ పంచాయతీలు భారీగా ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా భవిష్యత్తులో ఆయా అనధికారిక లేఅవుట్లలో చేపట్టే అభివృద్ధి పనుల భారం ఆయా గ్రామాల ప్రజలపై భారీగానే పడనుందని సుస్పష్టంగా తెలియవస్తుందని, మండలంలోని ఒక గ్రామం (జగిత్యాల జిల్లా పరిధికి అనుకుని ఉన్న) గ్రామ పంచాయితీ పరిధిలో దాదాపు ఇరవైకి పైగానే అనధికారిక ఇళ్ళ నిర్మాణ పర్మిషన్లు నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేయడం, కనీసం నిబంధనలలో పేర్కొన్న విధంగా డెవలప్మెంట్ ఛార్జీలు, ప్రోడాటా బెటర్మెంట్ ఛార్జీలు వసూలు చేయకపోవడం వల్ల సుమారు పదిహేను లక్షల రూపాయల వరకు ఆదాయం కోల్పోవడం జరుగుతుందని మండలలోని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈవిషయమై



జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారులులకి పిర్యాదు చేసి రెండేళ్లు గడుస్తున్నా చర్యలు చేపట్టడంలో అధికారులు కాలయాపన చేస్తుండటంతో జిల్లా పంచాయితీ అధికారులపై తీవ్రమైన అనుమానాలు నెలకొన్న పరిస్థితి ఏర్పడింది. అనధికారిక లేఅవుట్లు వేయడం వల్ల రియల్ మాఫియా అమాయకులను దోపిడీకి గురి చేస్తుంటే, తప్పు ఒకరిదైతే శిక్ష అనుభవించేది మరోకరు అన్న చందంగా తెలిసి తెలియక ఫ్లాట్లు కొన్న అమాయక వినియోగదారులపై భారం మోయాల్సిన పరిస్థితి ఏర్పాటైందని ప్రజలు వాపోతున్నారు. ఇదంతా ఎల్.ఆర్.ఎస్-2020 కు ముందు జరిగినదైతే ఎల్ఆర్ఎస్2020 తర్వాత అంటే 2020సం. తర్వాత రియల్ మాఫియాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్2020ని తీసుకువస్తే అనధికారిక లేఅవుట్లలో తెలిసో తెలియకో స్థలాలు కొన్నటువంటి అమాయక ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపడానికోసం ఎల్ఆర్ఎస్2020 వచ్చిన అనంతరం అధికారులు మేల్కోకుండా అవినీతి నిద్రలో మునిగి ఇబ్బడిముబ్బడిగా ఎక్కడికక్కడ దాదాపు ప్రధాన రహదారులపై మండలంలోని పలు గ్రామాల్లో ఇష్టారాజ్యంగా సాగుతున్న, అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదు సరికదా ప్రధాన రహదారులను ఆనుకుని రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు అవుతున్నా, ఆయా రహదారుల వెంట ప్రతిరోజూ ప్రయాణించే అధికారులకు వెంచర్లు కనిపించకపోవడం కొసమెరుపు. అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు నిలువరించడం కోసం అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కిందిస్థాయి సిబ్బందికి తగిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నా మండల, గ్రామ స్థాయిలో పనిచేస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఒకింత అసహనానికి గురవుతున్నారు. ఈఅనధికారిక లేఅవుట్ల ఏర్పాటును కట్టడి చేయడం కోసం గతంలో రెవెన్యూ, పంచాయతీ, పోలీసు అధికారులతో కూడిన టాస్క్ఫోర్స్ కమిటీలు ఏర్పాటు నామమాత్రంగానే తయారైందన్న అపవాదు ప్రజల మనస్సులో ఏర్పడింది. టాస్క్ఫోర్స్ కమిటీల పర్యవేక్షణ లోపం, పంచాయతీ అధికారుల అలసత్వంతో పాటు రెవెన్యూ అధికారులు నాలా చట్టం2020 నిబంధనలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా నాలా కన్వర్షన్ రిజిస్ట్రేషన్లు ఇబ్బడిముబ్బడిగా జరుగుతుండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. ప్రభుత్వం మారినా తమ తీరు మార్చుకొని అధికారులు గ్రామాలలో ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటైన అనధికారిక లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని, అధికారులు ఇప్పటికైనా మేల్కొని అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టం ప్రకారం గ్రామపంచాయతీలకు రావాల్సిన ఆదాయాన్ని పెంపొందించే విధంగా సరైన చర్యలు తీసుకుని స్థానిక సంస్థల అభివృద్ధికి కృషి చేయాలని మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# No necessary of Sympathy Politics




Finally in overall situation all their remaining attempts left in vain. They could not succeed in making KCR alone. Dr. Y.S. Rajasekhar Reddy tried his best to harm the Telangana movement, but his constant efforts failed. In the form of KCR entire Telangana moved forwards towards separate state movement. Nobody expected such stormy agitation like Tsunami. KCR knows well how to plan and run the agitation. He also knows how to incite the people towards the movement, how to spread the ideology and how to make echo the aspirations of Telangana people. Because of his all efforts finally Separate Telangana achieved. Fourteen years he relentlessly fought for the cause of Telangana and for this purpose he kept himself ready to become martyr.

Those selfish leaders who travelled in the car, for such a long period now being relinquish the party forgetting those days. Those leaders who came from other parties and whose motto is only for political survival leaving the party means their consciousness is not in favour of ideology. But those leaders who fought for fourteen years for the achievement of Telangana now wants to leave the party, is nothing but betrayal of the movement. Now they are telling that during agitation period, never wanted a single post. But they are not recognising the fact that if they had not participated in the movement, they might have not got recognition even as party cadre. Their journey with KCR during agitation period is the main cause for Congress party to invite them into their party fold. These leaders are unable to understand this fact and attracting themselves towards that party for the want of small political mileages. With such attitude they have been betraying the Telagana movement. Such selfish leaders are only causing to spoil Telangana. In order to eliminate such selfish politics, the presence of KCR needed for some more time.

Ethical politics is the greatest need of this time. Once no leader was dared enough to speak on Telangana. All political parties really wanted Separate State, but leaders were unable to move their lips because of fear of their political future. After emerging of KCR only, they began to raise their voice. Along with people every leader began to spoke with strong words. Still in those days some leaders from Congress and Telugudesam parties had not come forward to speak on separate Telangana. In such circumstances KCR only caused to enlighten them. Entire political society filled with vitality means KCR was the main reason. How can you expect such a strong leader KCR can be put in restrictions? Such thinking is only an illusion. Till the achievement of Telangana, slogan for Separate state echoed from villages to cities in the region. He started the Telagangana movement in single handed. He relentlessly fought with determination. When the movement had gradually moving in the path of success, leaders began to join him. Such KCR now again remain in single. Nobody knows that KCR only cause for this situation and doing intentionally. An eagle to regain its strength leaves it's all feathers, it also grind its nose for the emergence of new nose. Like that it lives in far away in the forest in single to regain its lost strength. Like that under the leadership of KCR again BRS emerges in new form. New journey will commence. 'Car' regains its strength. This is the fact one to understand.

Scan QR to hear and read this news in our Natidhatri

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999